# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

బుధవారం 19, జులై 2023 | 16 పేజీలు


## స్పష్టమైన ఎలక్టోరల్ రోల్ సిద్ధం చేయాలి



2లో...



## ఎడతెరపి లేకుండా
# కురుస్తున్న వర్షం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : వర్షాకాలం మొదలైన నాటినుండి ఇప్పటి వరకు చిరుజల్లులు తప్పా భారీ వర్షం పడనప్పటికీ, రెండు రోజుల నుండి వర్షాలు కురుస్తుండగా ఈదురు గాలులు, చలితో ప్రజలు రోడ్డుపైకి రాకపోవడంతో పాటు వృద్దులు వణుకుతు మంచానికి పరిమితమవుతున్నారు. కాగా చిన్నలు, పెద్దలు జాగ్రత్తలు తీసుకోకుంటే జ్వరంతో పాటు అంటు వ్యాధులు ప్రభలే అవకాశాలు ఎంతగానో ఉన్నాయి. ఈ సంవత్సరం వర్షాకాలం జూన్ మాసం 15 వ తేది నుండి వర్షాలు కురువాల్సి ఉండగా జూలై 15 నుండి కురుస్తున్నాయి.

2 లో..

- వాతావరణంలో మార్పులు
- ఒక నెల రోజుల తరువాత వర్షాలు
- రెండు రోజులుగా భారీ వర్షాలు, ఈదురు, చలి గాలులు
- వణుకుతున్న వృద్దులు, రోడ్డుపైకి రాని ప్రజలు
- మరో ఉపరితల ఆవర్తనం
- బంగాళఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం
- ఎల్లో అలర్ట్ ప్రకటించిన వాతవరణ కేంద్రం
- మరో నాలుగు రోజులు వర్షాలు
- ప్రజలు, వాహనదారులు అప్రమత్తంగా ఉండాలి
- జాగ్రత్తలు తీసుకుంటేనే వ్యాధులకు దూరం

## కల్తీలు ఫుల్..
# తనిఖీలు నిల్




- వంటనూనె నుండి పిల్లల చిప్స్ పాకెట్ల వరకు అంతా కల్తీ
- కానరాని ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు



2లో...

మెట్‌పల్లి - ప్రభాతవార్త : గతంలో కారం, పప్పు, ఉప్పు, వంట నూనె, కొబ్బరి నూనె, పిల్లల తినుబండారాలతో సహా సహజంగా తయారు చేసుకుని వినియోగించుకునేవారు. కానీ నేటి అధునిక సమాజంలో ప్రతి ఆహార పదార్థం, వంట నూనె, కొబ్బరి నూనె లాంటి ఉత్పత్తుల వినియోగానికి సైతం రెడిమెడ్ ఉత్పత్తులపైనే ఆధారపడాల్సి వస్తుంది. ఈ కారణంగా సహజంగా లభించే సరుకులు సైతం ప్రస్తుతం లభించడం లేదు. ఇక ఇదే అదునుగా భావిస్తున్న కల్తీ సరుకుల మాఫియా డివిజన్ కేంద్రం నుండి మొదలుపెడితే మండలాలు, గ్రామాలులో సైతం కల్తీ సరుకుల విక్రయాలు జరుపుకుని లక్షలు, లక్షలు దండుకుంటున్నట్లు విశ్వనీయ సమాచారం ద్వారా తెలుస్తుంది. అసలు ఆకాశాన్ని అంటుతున్న నిత్యావసర సరుకుల ధరల మూలంగా కొద్దో గొప్పో తగ్గించుకుందామని భావించే సామాన్య వినియోగదారులు తక్కువ ధరలో లభించే ఈ కల్తీ సరుకుల బారిన పడుతున్నారు.

## 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి
# ఓటు హక్కు కల్పించాలి

- జిల్లా యంత్రాంగానిదే బాధ్యత
- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త** :18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించే బాధ్యత జిల్లా అధికారులపై ఉన్నదని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష పేర్కొన్నారు.



2లో...

## అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి గంగుల




2వ పేజీలో...

**కరీంనగర్ ప్రభాతవార్త:** మమ్ము నమ్మి ఓటు వేసి గెలిపించి, ఎమ్మెల్యేగా మూడు సార్లు అవకాశం ఇచ్చిన ప్రజల రుణం తీర్చుకోవాలనే సంకల్పంతో వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండ కరీంనగర్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు పౌర సరఫరాలు, బీసి సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ అభివృద్ధిలో భాగంగా మంగళవారం నగరంలోని 9వ డివిజన్‌లో పర్యటించారు.

- ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాం: మంత్రి గంగుల

## ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షం

మొదటి పేజి తురువాయి..

1 నెల ఆలస్యంగా వర్షాలు కురువడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కాగా ఈ సంవత్సరం వర్షాలు తక్కువగా ఉంటాయా, ఎక్కువగా ఉంటాయా అని అర్థం కాని పరిస్థితిలో రైతాంగం ఉన్నది. ఈ నేపథ్యంలో రైతులు వరి సాగు చేయాలా,లేదా అరుతడి పంటలు పెట్టాలా అర్థం కాని సమస్యగా వేచి చూస్తున్నారు. మొదటి చిరు జల్లులకు రైతులు పత్తి, పసుపు,మొక్కజోన్న పంటలు సాగు చేసినారు.60 శాతం మంది రైతుల విత్తనాలు వర్షాలు లేక మొలకేత్తలేదు. దీంతో జులై మాసంలో మళ్లీ విత్తనాలు పత్తి, మొక్క జోన్న. పసుపు వేస్తున్నారు.కాగా సోమవానం రాత్రి నుండి మంగళవారం రోజంతా వర్షం కురుస్తుంది.అంతే కాకుండా వాతావరణ శాఖ అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది.బుద,గురు, శుక్రవారాలలోను భారీగా వర్షాలు కురువనున్నట్లు తెలిపింది,బుదవారం లోగా బంగాళఖాతం వాయువ్య ప్రాంతంపై గాలులతో ఆవర్తనం ఏర్పడనుందని వాతవరణ శాఖ అంచనా వేసింది. మరోవైపు ఝర్ఖండ్ దక్షణ ప్రాంతంపై 7.6 కిలోమిటర్ల ఎత్తు వరకు మరో ఉపరితలం ఆవర్తనం ఉంది.వీటి ప్రభావంతో నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నందున భారీ వర్షాలు కురిసే సూచనలు ఎంతగానో ఉన్నాయి. ఈ నేపథ్యంలో మరో నాలుగు రోజులు వర్షాలు కురుస్తాయని అని వాతావరణ శాఖ తెలుపడంతో రైతాంగం ఆందోళన చెందుతున్నారు.వర్షాలు కురువడమే కాకుండా ఈదురు గాలులు, చలితీవ్రత ఎక్కువగా ఉండడంతో జనం రోడ్డు పైకి రావడంలేదు, అంతే కాకుండా వృద్ధులు మాత్రం చలితో మంచాలకే పరిమిత మయ్యారు. వర్షాలు సుమారు మరో నాలుగు రోజులు కురువనుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అంతే కాకుండా పురాతన,పాత ఇళ్లు, బిల్డింగ్‌లు, పూరి గుడిసేలు శిథిలావస్తలో ఉన్నవాటిలో నివాసాలు ఉండకూడదు. వర్షాలకు తడిసి ముద్దయి కూలిపోయో అవకాశాలు ఎంతగానో ఉంటాయి. ఈ వర్షాలతో పత్తి, పసుపు. మొక్కజోన్న , కూరగాయలు పంటలు వేసిన రైతులు రెండవ సారి నష్ట పోయే ప్రమాదం ఉన్నది. మొదటి సారి వర్షాలు లేక వేసిన విత్తనాలు మొలకెత్తక ఎండిపోయినాయి. మరోసారి విత్తనాలు వేయగా ఈ వర్షాలతో భూమిలో నీరు నిలిచి విత్తనాలు మొలకెత్తక, కొద్దిగా మొలకెత్తిన విత్తనాలు నీటిలో మునిగి పోవడంతో మళ్లీ రైతులు తీవ్రంగా నష్ట పోయో ప్రమాదం ఉన్నది.అలాగే ఈ వర్షాలకు నీరు నిలిచి దోమలు ఈగలతో వ్యాదులు ప్రభలే ప్రమాదం ఎంతగానో ఉంది. దీంతో ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకుంటేనే ప్రమాదాల నుండి వ్యాధుల నుండి బయటపడే అవకాశాలు ఉన్నాయి.

## 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి

మొదటి పేజి తురువాయి..



మంగళవారం సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి,మున్సిపల్ కమీషనర్లు,బూత్ స్థాయి సూపర్వైజర్లు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన,తప్పులు లేని ఓటర్ల జాబితా తయారు చేయాలని,చట్టపరిధిలో ఎన్నికల కమీషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ యంత్రాంగం పనిచేస్తుందని,ఎన్నికల నియమావళి ననుసరించి విధులు నిర్వహించాల్సి ఉంటుందని అన్నారు.జిల్లాలో 18 ఏండ్లు నిండిన వారందరి పేర్లను ఓటరు జాబితాలో ఓటరుగా నమోదు చేయాలని,బూత్ స్థాయి అధికారులు వారి పరిధిలోని ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు సేకరించాలని అన్నారు.ఓటరుగా నమోదు,మార్పులు,చేర్పులు,తొలగింపులకు సంబంధించిన సమాచారంతోపాటు అందుకు అవసరమైన సమాచారం సేకరించి నిర్ణీత ఫారాల ద్వారా పనులు పూర్తి చేయాలని,ఎన్నికల కమీషన్ జారీ చేస్తున్న ప్రతి అంశాన్ని ఎన్నికల సిబ్బంది అవగాహన కలిగి ఉండాలన్నారు.ట్రాన్స్ జెండర్లు,సెక్స్ వర్కర్ల సమాచారాన్ని సేకరించి వారికి ఓటు హక్కు కల్పించాల్సిన బాధ్యత ఆయా బూతు స్థాయి అధికారులకు ఉందని అన్నారు.దివ్యాంగుల ఓటర్ల పేరును నమోదు చేసి ఫ్లాగ్ చేయాలని అన్నారు.జెండర్,ఇపీ,రేషియాలను పరిశీలించాలని సూచించారు.ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జిల్లాలోని బూతు స్థాయి అధికారులకు ఆయా సహాయ ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఓటరు జాబితా నుండి పేరును తొలగించే సమయంలో తొలగింపుకు కారణాలను స్పష్టంగా నమోదు చేయాలని అన్నారు.జిల్లాలో 18,19 ఏళ్ల వయస్సు కలిగిన యువత పేర్లు ఓటరు జాబితాలో నమోదు చేయడంలో కొంత వ్యత్యాసం ఉన్నట్లు గమనించడం జరిగిందని,అలాగే 80 సంవత్సరాలకు పైబడి ఉన్నవారి పేర్ల తొలగింపునకు సమాచారాన్ని సేకరించాలని అన్నారు.ఒక ఫారంలో నమోదు చేయాల్సిన వివరాలు మరో ఫారంలో నమోదు చేయడం వలన తొలగింపునకు కారణం అవుతున్నాయని,నిర్థిష్ట ఫారాలలో పూర్తి సమాచారాన్ని నమోదు చేయాలని అన్నారు.గత జనవరి 5న ఫైనల్ ఎలక్టోరల్ సిద్దం చేయడం జరిగిందని,త్వరలో జరుగనున్న ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రెండవ ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతున్నదని,అక్టోబర్ 1,2023 నాటికి 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరి పేరు ఓటరుగా నమోదు చేయవలసి ఉందని అన్నారు.అనంతరం మాస్టర్ ట్రైనర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత,మాస్టర్ ట్రైనర్లు సంతోష్,నవీన్,సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు,మున్సిపల్ కమీషనర్లు,సూపర్వైజర్లు,తదితరులు పాల్గొన్నారు.

## కల్తీలు ఫుల్ తనిఖీలు నిల్

మొదటి పేజి తురువాయి..

ఫలితంగా అంతుచిక్కని రోగాల పాల వంట నూనె నుండి పిల్లలు తినే చిప్స్ పాకెట్ల వరకు అంతా కల్తీ డివిజన్ కేంద్రం నుండి మొదలుకుంటే మండలాలు, గ్రామాలలోని కిరాణా దుకాణాలలో కల్తీ(ఎఫ్ఎస్ఎస్ఏఐ ధృవీకరణ లేని) ప్రఖ్యాత బ్రాండ్లను పోలీన నూనె ప్యాకెట్లు పిల్లలు తినే బింగో, లేస్ ప్యాకెట్లును పోలీన చిప్స్ పాకెట్లు, పాపడాలు, పల్లిపట్టీలు, చాకోలెట్లు ఇతర తినుబండారాలు విరివిగా లభ్యమవుతున్నాయి. ప్రఖ్యాత బ్రాండ్లను పోలీన డిజైన్స్ ఉండడంతో నిరక్షరాస్యులైన వినియోగదారులు ఆయా పాకెట్లను చూసి బ్రాండెడ్ సరుకులు అనుకుని మోసపోతున్నారాని సమాచారం.

**కల్తీ సరుకుల విక్రయంలో అరితేరుతున్న కొందరు కిరాణా వర్తకులు**

ఎఫ్ఎస్ఎస్ఏఐ ధృవీకరణ లేని సరుకుల తయారీ చేసే కంపెనీదారులు తమ సరుకులు అమ్మకాలకు కొంతమంది కిరాణా దుకాణాలదారులనే ముఖ్య విక్రయదారులుగా ఎంచుకుని వారికి అధిక మార్జిన్(లాభాలు)లు ఎరగా వేస్తుండడంతో కొంతమంది కిరాణా దుకాణదారులు అధిక లాభాలకు ఆశపడి ఢిల్లీ సరుకులను వారి మాటల చతురతతో సామాన్య వినియోగదారులకు అంటగడుతూ అధిక లాభాలు అర్జిస్తున్నట్లు సమాచారం. డిటర్జెంట్ వంటి ఉత్పత్తులు కల్తీవైన పెద్దగా ప్రమాదం లేదు కానీ ఆహారానికి ఉపయోగించే వంటనూనె, పిల్లలు తినె చిప్స్ పాకెట్లు, చాకొలెట్ వంటి కల్తీ ఉత్పత్తులను ఆంటగట్టడం ద్వారా అవి వినియోగించిన వ్యక్తులకు క్యాన్సర్ లాంటి ప్రమాదకరమైన జబ్బులు వచ్చే ప్రమాదం ఉందని వైద్యులు తెలుపుతున్నారు. అయినప్పటికి కొందరు కిరాణాదారులు అన్ బ్రాండెడ్ ఆహార పదార్థాలను అంటగట్టడం క్షమించరాని నేరంగా పరిగణించాల్సి ఉంటుంది.

**బజ్జిలు, ఇతర తినుబండారాలకు రిసైకిల్డ్ వంటనూనె వినియోగం**

పట్టణంలో సామాన్యులు ఉపాధిగా బజ్జిలు, సమోసా లాంటి వ్యాపారాలు నెలకొల్పుకొని జీవనం సాగిస్తున్నారు. అయితే వారి ఉత్పత్తుల తయారీలో అధిక లాభాలను పొందాలనే దురాశ కల్గిన కొందరు మాత్రం బజ్జీల తయారీకి కల్తీ నూనెను ఉపయోగిస్తూ ఉండడం, మరికొందరు బ్రాండెడ్ నూనె ఉపయోగిస్తున్నప్పటికి ఒకరోజు వినియోగించిన మరిగిన నూనెను మరునాడు బజ్జీల తయారీకి వినియోగిస్తున్నట్లు సమాచారం వెలువడుతుంది. ఈ తతంగం మూలంగా ఆ తినుబండారాలు ఆరగించే వ్యక్తులకు క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన రోగాలు దాపురించే ప్రమాదం ఉందని వైద్యులు తెలుపుతున్నారు.

**కానరాని ఫుడ్ ఇన్స్‌పెక్టర్ తనిఖీలు**

డివిజన్‌లో ఆహార పదార్థాల నుండి వంట నూనె, తినుబండారాల వరకు అన్ని కల్తీ జరుగుతున్నప్పటికి ఫుడ్ ఇన్స్‌పెక్టర్ ఏ ఒక్క రోజైనా సంబంధితా కిరాణా దుకాణాలు, వీధి బజ్జీల వ్యాపారులపై తనిఖీలు జరిపిన దాఖలాలు కనిపించవు. వెంటనే ఫుడ్ ఇన్స్‌పెక్టర్ స ్పందించి డివిజన్‌లో కల్తీ సరుకులను విక్రయిస్తున్న కిరాణా దుకాణాదారులను, రీ సైకిల్డ్ నూనెతో వంటకాలు చేసి వ్యాపారం నడిపే వారిపై ఆకస్మిక తనిఖీలు చేసి తగు చర్యలు తీసుకోవాలని డివిజన్ ప్రజలు కోరుతున్నారు. **ఫోన్ చేసిన స్పందించని ఫుడ్ ఇన్స్‌పెక్టర్...** కల్తీ నూనె వాడకం మెట్‌పల్లిలో రోజురోజుకు పెరిగిపోతున్న తరుణంలో పలు హోటళ్ళు, కిరాణదుకాణాలలో తనిఖీల నిర్వహణ విషయమై మెట్‌పల్లి ఫుడ్ ఇన్స్‌పెక్టర్‌కు 'ప్రభాతవార్త' విలేకరి ఫోన్ చేయగా స్పందించలేదు. ఇలా ప్రజల ఆరోగ్యంకు సంబంధించిన కల్తీనూనె వినయోగ విషయంపై సంబంధితా ఫుడ్ ఇన్స్‌పెక్టర్ స్పందించకపోవడం పలువురిని ఆశ్చార్యానికి గురి చేస్తుంది.



## అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి గంగుల

మొదటి పేజీ తురువాయి..



నగర సుంధరీకరణ నేపథ్యంలో కోతిరాంపూర్ చౌరస్తాలో నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి హరిశంకర్, కమీషనర్ సేవా ఇస్లావత్, స్థానిక కార్పొరేటర్ జంగిలి ఐలేందర్ యాదవ్, పలువురు పాలకవర్గ సభ్యులతో కలిసి నగరపాలక సంస్థకు చెందిన నిధులతో పద్మానగర్ చౌరస్తా, కోతిరాంపూర్ చౌరస్తా, సిక్ వాడీ చౌరస్తా ఐలాండ్ జంక్షన్ అభివృద్ధి పనలుకు భూమీ పూజ చేసి పనులు ప్రారంభించారు. దాదాపు రూ.4కోట్ల నిధులతో నగరంలోని 13 నూతన జంక్షన్లను సుంధరీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. ప్రజలకు ఇఛ్చిన హామీ మేరకు కరీంనగర్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాట్లు తెలిపారు. గత 50 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ పాలనలో మున్సిపల్ చైర్మన్‌గా, మేయర్‌గా, నాయకులు పదవులు అనుభవించి నగరాన్ని ధ్వంసం చేశారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం వ్చే వరకు కాంగ్రెస్ పార్టీ పాలకులే మేయర్‌గా, చైర్మన్‌లుగా ఉన్నారని తెలిపారు. నగరంలో ఉన్న రోడ్లన్ని తవ్వి నగరంలో విధ్వంసం సృష్టించారని మండిపడ్డారు. నగరం గుంతల మయంగా ఉన్నా ఏనాడు ఒక్క కొత్త రోడ్డు వేయలేదన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రాన్ని కుగ్రామంగా మార్చిన ఘనత కాంగ్రెస్ నాయకులదే అన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత కరీంనగర్ ప్రజలు కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేశారని, 60 డివిజన్లలో ఒక కార్పొరేటర్‌ను కూడా ప్రజలు గెలిపించలేదన్నారు. రాబోయే రోజుల్లో ఇదే చరిత్ర పునరావృతం అవుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులపై ప్రజలకు ఎన్నడో నమ్మకం పోయిందన్నారు. మాపై నమ్మకంతో ఓట్లు వేసి, నన్ను మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని తెలిపారు. తెలంగాణలో 2 సార్లు మేయర్‌గా మాకే అవకాశం ఇచ్చారని, అలాంటి ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా కరీంనగర్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. స్వయం పాలనలో కరీంనగరాన్ని అద్భుతంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే 7 ఐలాండ్‌లను ప్రారంభించామని, మరో ఐదు నుండి 6 ఐలాండ్లా పనులను త్వరలోనే ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. వాటికి సంబంధించిన డిజైన్‌లు కూడా పూర్తయ్యాయన్నారు. నెల రోజుల్లో కోతిరాంపూర్, పద్మనగర్, సిక్ వాడీ ఐలాండ్లను పూర్తి చేస్తామని తెలిపారు. డైనిమిక్ లైటింగ్‌తో కేబుల్ బ్రిడ్జి ఆకర్షణీయంగా మారిందని, సెప్టెంబర్ మొదటి వారంలో మానేరు రివర్ ఫ్రంట్ మొదటి దశ అందుబాటులోకి తీసుకోస్తామని స్పష్టం చేశారు. 6 నుంచి 8 నెలల్లో నగరం రూపురేఖలు మొత్తం మార్చుతామని హామీ ఇచ్చారు. ఎన్నికల వేల మళ్ళీ ఒక అవకాశం ఇవ్వాలని మాయమాటలు చెబుతూ ప్రజల వద్దకు వస్తున్నారని, మళ్లీ అవకాశమిస్తే కరీంనగర్‌ని గుడ్డి దీపంగా మార్చే ప్రయత్నం సాగుతుందని తెలిపారు. ఆకలిమీద ఉన్న కాంగ్రెస్ నాయకులు చివరకు కేబుల్ బ్రిడ్జీ కేబుళ్ళు, గీత భవన్ ఐలాండ్‌లోని అల్యూమినియాన్ని కూడా అమ్ముకుంటారని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ఓట్ల కోసం వస్తే మళ్లీ 50 సంవత్సరాల దరిద్రాన్ని చూడలేమని ముఖం మీద చెప్పాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కరీంనగర్‌ను మా ప్రభుత్వం సుంధరంగా మార్చి, ప్రజల జీవన ప్రమాణాలు ఇంకా పెంచి బావి తరానికి అందించాలనే గొప్ప సంకల్పంతో పని చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో కరీంనగర్ నగరానికి పర్యటక శోభ వస్తుందని, తద్వారా కొత్త కంపెనీలు వచ్చి, ప్రజల బ్రతుకులు మారుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## స్పష్టమైన ఎలక్టోరల్ రోల్ సిద్ధం చేయాలి

మొదటి పేజి తురువాయి..

**- అర్హత ఉన్న ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు అయ్యోలా చూడాలి**

**- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** జిల్లాలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేసేలా సమర్దవంతమైన బిఎల్ఓలు పని చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు. మంగళవారం సమీకృత కార్యాలయంలో సమావేశ మందిరంలో ఫోటో ఎలక్టోరల్ రోల్స్ 2వ ఎస్ఎస్ అర్ 2023 బూత్ స్థాయి అధికారుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పారదర్శకమైన ఎన్నికల జాబితా తయారు చేయాలని,ఓటర్ల జాబితలో మార్పులు చేయడంలో జాగ్రత వహించాలని సూచించారు.ఇంటింటి సర్వే ద్వారా ఓటర్లు జాబితాను నిర్ధారించాలని అన్నారు. ఫారం-6,ఫారం-6ఎ,ఫారం- 6బి, 7,ఫారం 8 గురించి ఓటర్లుకు బిఎల్‌వోలు తెలియజేయలన్నారు.ఫారం 8 గతంలో ఉన్న కరెక్షన్ ఆప్షన్‌తో పాటు షిఫ్టింగ్ పిడబ్ల్యూడి మార్కింగ్ తదితర ఆప్షన్లు గురించి వివరించాలని చెప్పారు. గరుడ యాప్‌లో వివరాల నమోదు సక్రమంగా జరిగేలా చూడాలని ,పోలీంగ్ స్టేషన్లను సందర్శించి అన్ని సౌకర్యాలు ఉన్నయని చుసుకోవాలని అన్నారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని అన్నారు.పోలింగ్ కేంద్రం పరిధిలో ఓటరుగా ఉన్న ప్రతి ఒక్కరి ఫోటో,వివరాలు సరిగా ఉండాలన్నారు.వికలాంగులకు వృద్దుల కోరకు ర్యాంపులతో పాటు ఇతర మౌలిక సదుపాయలను ఖచ్చితంగా కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, ఆర్‌డివో పవన్ కుమార్, ఎమ్మార్వో రాజు, అదికారులు తదితరులు పాల్గొన్నారు.

# నీవు చెప్పిన విద్యయే కదా నీరజాక్షా !

**- ఆ ఐదుగురిని తొలగించాలనడం మీకుతగునా నాయకా ?**

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

రామగుండం టిఆర్ఎస్-బిఆర్ఎస్ పార్టీ పంచాయతీ పూర్తి స్థాయిలో ముదిరిపోయింది. నియోజక వర్గం పరిధిలోని గోదావరిఖని ప్రధాన చౌరస్తా ఏరియా, మున్సిపల్‌కరాబ్బరేషన్ మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న ముప్పైవ డివిజన్, సింగరేణి కాలరీస్ సంస్థకు చెందిన బొగు గగనులు, బసంతనగర్‌లోని కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీతోపాటు రామగుండం కేంద్రం అయిన పాత రామగుండం ఇలా ముఖ్యమైన ప్రాంతాలలో ఆశావాహులు పాదయాత్ర నిర్వహించారు. అంటే రామగుండం నియోజక వర్గంలో ప్రధాన కేంద్రాలలో అసమ్మతీయులు అని పిలువబడుతున్న సింగరేణి సంస్థలో గుర్తింపు పొందిన కార్మిక సంఘం టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, తెలంగాణ ఉద్యమ నాయకుడు, సీనియర్ మున్సిపల్ కార్పొరేటర్, అసంఘటిత కార్మిక సంఘాల నాయకుడు పాతపల్లి ఎల్లయ్య యాదవ్, రామగుండం కార్పొరేషన్ తొలి మేయర్ కొంకటి లక్ష్మినారాయణ, రామగుండం గ్రామీన ప్రాంతాలలో రెండు దశాబ్దాల రాజకీయ ప్రతినిధి పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి, కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీ గుర్తింపు పొందిన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు, కన్నాల రాణాపూర్ గ్రామంలో నాలుగు పర్యాయాలు సర్పంచ్‌గా ఎన్నికైన బయ్యపు మనోహర్ రెడ్డి లాంటి ప్రజలలో గుర్తింపు పొందిన ప్రజా నాయకులు, కార్మిక నాయకులను బిఆర్ఎస్ పార్టీ నుంచి బహిష్కరించాలని నియోజక వర్గం స్థాయి జనరల్ బాడీ సమావేశంలో చర్చించి, తీర్మాణం చేసి, ఆ తీర్మాణంపై తగిన చర్య తీసుకోవాలని రాష్ట్ర అధిష్టానం ఆమోదం కోసం పంపారు. కానీ మీరు రాజకీయంగా రామగుండం అసెంబ్లీ నియోజక వర్గం, అసెంబ్లీ నియోజక వర్గాల పునిర్వభజన జరిగిన 2009 నుంచి మీరు పార్టీలో వ్యవహరించిన పద్ధతి మీకు పార్టీ చేసిన పద్ధతి మీరు పార్టీకి అంకిత భావంతో ఉన్న పద్ధతి అంతా కూడా మీరు సంబోధించే అసమ్మతి వాదులు మీకు ఒక లేఖ విడుదల చేశారు. అందులో ఏమైనా కల్పించినవి ఏమైనా విషయాలు ఉన్నాయా అనేది స్పష్టంగా విశ్లేషణ జరిపితే బావుంటుంది. ఎందుకంటే అసమ్మతి వాదులు విడుదల చేసిన బహిరంగ లేఖలో ఏమైనా తప్పుడు ఆరోపణలు ఉంటే చర్చనీయాంశంగా తీసుకోవాలి. దాదాపుగా వారు పేర్కొన్న విషయాలు బహిరంగంగా జరిగినవే కదా. ఇక ఇక్కడ ఒక ప్రముఖంగా శ్రీరామ చంద్రుడు ఒకానొక ప్రత్యేక పరిస్థితిలో ఆయన నమ్మిన బంటు ఆజంనేయ ఇద్దరి మధ్య యుద్ధం కూడా సంభవించే సమయంలో మాటల వాధనలలో ఆంజనేయ స్వామి రామచంద్రున్ని ప్రశ్నిస్తారు. అయ్యా శరణం అన్న వారికి మరణం లేదని, మీరు చెప్పిన విద్యయే కదా నీరాజాక్ష అని బదులు ఇవ్వడం జరుగుతుంది. అందుకే అభయం ఇచ్చిన నేను ఎలా మాట తప్పాలి అంటారు. ఈ పార్టీలో క్రమశిక్షణ కార్యకర్తగా మీరున్నారా మాకు ఇంటి శిక్ష విధించడం మీకు సబబేనా అని వారు ప్రశ్నించారు. ఇప్పటికే ఈ ఇరు వర్గాల సమస్య మీ పరిధి నుంచి చేజారిందని భావించాలి. ఈ వివాదం సంకేతాలు మీరు గమనించి ఒక జిల్లా పార్టీ అధ్యక్షులుగా మీరు చేయాల్సిన సమయంలో మీరు ఏ విధంగా ఆలోచించారో గానీ మీరు సమన్వయం చేయాల్సిన పనిని మీరు ఊహించని పరిస్థితి తారుమారైంది. ఒక్క మాటలో చెప్పాలంటే విషయం రాష్ట్ర పార్టీ అధిష్టానం చేతిలో పెట్టారు. ఇక రాష్ట్ర నాయకత్వం ఏమి ఆదేశాలు జారీ చేస్తుందో వేచి చూడాల్సిందే. ఏది ఏమైనా ఏ రాజకీయ పార్టీలు కూడా తమకు అనువైన నాయకులు మన ఆధీనంలో ఉండాలని భావిస్తుందని పలువురు భావిస్తున్నారు.

## కదిలిన జిల్లా కార్మిక నాయకులు మండల కేంద్రంలో ధర్నా, రాస్తారోకో

**- అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎంపిడిఓను సస్పెండ్ చేయాలి**

**ముస్తాబాద్, ప్రభాతవార్త.**



మండల కేంద్రంలో మంగళవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గత పద మూడు రోజులుగా కొనసాగుతున్న జిపి కార్మికుల శాంతియుత సమ్మె కాస్త ఉద్రిక్తతలకు దారి తీసింది. అందుకు గల పరిణామాలను పరిశీలిస్తే ఆదివారం రోజున కార్మికులు సమ్మె విరమించాలని కోరుతూ ఎంపిడిఓ రమాదేవి కార్మికులతో మాట్లాడే క్రమంలో కార్మికులను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. సోమవారం రోజున చెత్త ట్రాక్టర్‌ను బయటకు తీసి ప్రైవేట్ లేబర్‌ను పెట్టి పోటీ కార్మికులతో పని చేయించడానికి ప్రయత్నించగా, మండల జిపి కార్మికులు ట్రాక్టర్ డ్రైవర్‌ను తమ సమ్మెకు మద్ధతు ఇవ్వాలని కోరిన క్రమంలో రెగ్యూల్ కార్మికుల ఉద్యోగికి ఒప్పంద కార్మిక ఉద్యోగులకు మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కార్మికులను ఉద్దేశించి మా గ్రామ పంచాయతీ ముందు సమ్మె ఎందుకు చేస్తున్నారు ఎవరు గ్రామ పంచాయతీ ముందు వారు సమ్మె చేసుకోవాలని కార్మికులను ఉద్దేశించి మాట్లాడారని ఆరోపిస్తూ కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం మండల కేంద్రంలో వారసంత జరుగగా చెత్తను తొలగించడానికి రాత్రి వేళలో పోటీ కార్మికులను పెట్టి చెత్తను తరలించడానికి ప్రయత్నిస్తుండగా, వారిని సమ్మెకు సహకరించాలని కోరుతున్న క్రమంలో కార్మికులు వాగ్వివాదానికి దిగారనే నెపంతో అర్ధరాత్రి కార్మికులను అక్రమ అరెస్ట్ చేసి ఉదయం వేకువ జామున వదిలి పెట్టారని ఆరోపిస్తూ మంగళవారం ఉదయం జిల్లా కార్మికుల సంఘాల నాయకులతోపాటు పలు మండలాల కార్మికులతో కలిసి మండల కేంద్రంలో ధర్నా, రాస్తారోకోకు దిగారు. కార్మికుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎంపిడిఓను సస్పెండ్ చేయాలని, రెగ్యూలర్ కార్మికుడు చేసిన వ్యాఖ్యను వెనక్కి తీసుకోని తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీకార్యాలయాన్ని ముట్టడించారు. ఎంత సేపటికీ స్పందన లేకపోవడంతో సర్పంచ్, ఎంపిడిఓ, రెగ్యూలర్ కార్మికుడితోపాటు, ఈఓపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు జిల్లా కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. కాగా ఇట్టి విషయంపై ఎంపిడిఓను వివరణ కోరగా, కార్మికులు అంటే తనకెంతో గౌరవమని, వారిని కించపరిచే వ్యాఖ్యలు తాను ఏమీ చేయలేదని, ఎవరో చెప్పిన మాటలు పట్టుకొని తమ జీవితాలను ఆగం చేసుకోవద్దని, డ్యూటీలో చేరాలని మాత్రమే కోరానని అన్నారు. అక్రమ అరెస్ట్‌లపై ఎస్ఐ మాట్లాడుతూ అర్ధరాత్రి వేళ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగానే వర్షంతో తడుస్తున్నారనే కారణంతోనూ మానవతా ధృక్పథంతో అదుపులోకి తీసుకొని వదిలేసినట్లు తెలిపారు. సర్పంచ్ కార్మికులను ఉద్దేశించి ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయలేదని తెలుపి రెగ్యూలర్ కార్మికుడు తన పని తను చేసుకున్నాడని తెలిపారు. జిపి కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ నిరవధిక సమ్మె కొనసాగుతుందని, పంచాయతీ కార్మికుల డిమాండ్లు నెరవేర్చే వరకు పోరాటం ఆగదని, పోలీసులను పెట్టి సమ్మెను ఆపలేరని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా వారి డిమాండ్ల సాధన కోసం కార్మికులు రోడ్డుపై బైఠాయించడంతో అందరికి కళ్లు చెమర్చాయి. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్, సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ, జిపి జిల్లా కార్యదర్శి అన్నల్దాస్ గణేష్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎలిగేటి రాజశేఖర్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర రాకేష్, జిపి మండల సిఐటియు అధ్యక్షులు జెల్లి లక్ష్మణ్ తదితరులున్నారు.

## బడి వేళకు బస్సు రాక విద్యార్థులకు తప్పని తిప్పలు

**ముస్తాబాద్, ప్రభాతవార్త.**

మండల కేంద్రంలోని నామాపూర్ మోడల్ స్కూల్ విద్యార్థులకు పాఠశాల సమయానికి బస్సులు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర రాకేష్ విద్యార్థులతో కలిసి రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల పాఠశాలల, కళాశాలల సమయానికి అనుగుణంగా బస్సులు నడిపించాలని, ముఖ్యంగా పోతుగల్, గూడెం, కొండాపూర్, ఆవునూర్, సేవాలాల్ తండా, మోర్రాపూర్ గ్రామాల విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని సమయానుకూలంగా బస్సులు నడపాలని డిమాండ్ చేశారు.




## నేరాలు-దారుణాలు

### కారును జెసిబి ఢీకొట్టడంతో ఇరువురికి గాయాలు

**ధర్మపురి, ప్రభాతవార్త :**



ధర్మపురి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కారును జెసిబి ఢీకొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న ఇరువురికి గాయాలయ్యాయి. సంఘటన వద్ద ఉన్న స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ధర్మపురి నుండి కారు లక్షెట్టిపేట్ వైపు వెళ్తుండగా, ఎదురుగా వస్తున్న జెసిబి చౌరస్తా మూల మలుపు వద్ద కారును ఢీకొట్టింది. దాంతో కారులో ఉన్న వెంకటేష్ అనే వ్యక్తికి తీవ్రగాయాలు కాగా మరో వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వారిని వైద్యం కోసం ఆసుపత్రికి తరలించారు.

### గుండె పోటుతో గల్ఫ్‌లో ముచ్చర్ల వాసి మృతి

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

జీవనోపాధికై గల్ఫ్ దేశానికి వెళ్లిన వసలజీవి గుండెపోటుతో హఠన్మరణం చెందిన సంఘటన మంగళవారం గంభీరావుపేట మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని ముచ్చర్ల గ్రామానికి చెందిన కోల అంతయ్య (62) సాదీలో గుండెపోటుతో మృత్యువాతకు గురయ్యాడు. బ్రతుకు దెరువుకై కొన్ని సంవత్సరాలుగా సౌదీ దేశం వెళ్లివస్తుండి, అక్కడ పనిచేస్తుండగా ఉన్నటుండి చాతిలో నొప్పి వచ్చి కుప్పకూలి తక్షణం చికిత్స నిమిత్తం అక్కడి ఆస్పత్రికి తీసుకేళ్లగా మృతి చెందారు. మృతునికి భార్య ఇరువురు కుమారులు కల్గివున్నారు. అంతయ్య మరణ వార్త తెలియగానే వారి కుటుంభికులు కన్నీరుతో భోరున విలపించారు. మృతున్ని త్వరగా స్వగ్రామానికి వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు.

### అతిథి అధ్యాపకుల నియమాకానికి దరఖాస్తుల ఆహ్వానం

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అతిధి అధ్యాపకుల నియమాకానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి మంళవారం తెలిపారు. కంప్యూటర్ సైన్స్-2, కామర్స్-2, తెలుగు-1, హిస్టరీ-1, సబ్జెక్టులలో పీజీ 55 శాతం ఉన్న వారు దరఖాస్తు చేసుకోవల్సిందిగా కోరారు. పీహెచ్‌డీ, నెట్, సెట్ మరియు పూర్వనుభవం కల్గిన వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వబడనున్నట్లు వెల్లడించారు. అర్హత కల్గిన అభ్యర్థులు ఈ నెల 20 సాయంత్రం 4 గంటల లోపు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపిక ప్రక్రియ మరుసటి రోజు 21న సంబధిత కళాశాలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇట్టీ అవకాశాన్ని అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు పాటించండి

**ముత్తారం, ప్రభాతవార్త.**

రానున్న 48 గంటలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు పాటించాలని తహశీల్దార్ కె.వరంధన్ ఒక ప్రకటనలో ప్రజలకు సూచించారు. వర్షానికి తడిసిన విద్యుత్ స్తంభాలను, గోడలను తాకకూడదని తెలిపారు. చెట్ల కింద ఉండరాదని, ఫోన్స్ ఉపయోగించవద్దని తెలిపారు. రైతులు బావులు, బోర్ల వద్ద కరెంట్ పెట్టే ముందు తడిసిన స్టార్టర్ బాక్స్‌లను, ఫ్యూజ్ బాక్స్‌లను చేతులతో ముట్టుకోరాదని తెలిపారు. వర్షానికి రోడ్లు కొట్టుకుపోయి, గుంతలు ఏర్పడి, అందులో నీరు నిల్వ ఉండి ఆ గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురి అయ్యి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉందని అన్నారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వర్షాలకు కల్వర్టు, చిన్న చిన్న బ్రిడ్జీల వద్ద నీరు ప్రవహిస్తున్నప్పుడు వాహనాలతో దాటేందుకు సాహసం చేయవద్దని సూచించారు. అవసరముంటేనే బయటకు రావాలని సూచిస్తూ, తగిన జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు.

## బీజేవైయం కార్యవర్గ సభ్యునిగా చెట్లపెల్లి సాగర్

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా బీజే వైయం కార్యవర్గ సభ్యు లుగా చెట్లపెల్లి సాగర్‌ని నియమిస్తూ బీజేవై యం రెంటం జగదీష్ నియామక పత్రం అందజేశారు. నూత నంగా ఎన్నికైన సాగర్ మాట్లాడుతూ బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా నని, రాబోయే ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపుకోసం సైనికుల్లా పనిచేస్తానన్నారు. తన నియమాకానికి సహకరించిన ఎంపీ ధర్మపురి అరవింద్, జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్యనారయణ, బీజేపీ కార్యవర్గ సభ్యులు సురభి నవీన్‌కుమార్, కౌన్సిలర్ మాడవేని నరేష్, బీజేపీ, బీజేవైయం నాయకులు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.

## ఆశావాహులకు జిల్లా మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపు ?

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం నియోజక వర్గంలో టికెట్ ఆశిస్తున్న బిఆర్ఎస్ పార్టీ ఆశావాహులు, టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, సీనియర్ నాయకుడు పాతపల్లి ఎల్లయ్య యాదవ్, మాజీ తొలి మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ, కేశోరాం సిమెంట్ యూనియన్ అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి, పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణిలను మంత్రి కొప్పుల ఈశ్వర్ నుంచి పిలుపు వచ్చినట్లు తెలిసింది. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు టికెట్ ఇస్తే గెలవదని, ఆయనపై అవినీతి, అక్రమాలు ప్రచారం చేస్తూ ప్రజా ఆశీర్వాద యాత్ర నిర్వహిస్తున్న ఈ ఐదుగురిని మంత్రి చర్చించడానికి ఈ రోజు సాయంత్రం ఆహ్వానించినట్లు తెలిసింది. సోమవారం నాడు రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు నియోజక వర్గ స్థాయి సర్వసభ్య సమావేశం నిర్వహించి, ఈ ఐదుగురిపై క్రమశిక్షణ చర్యలు తీసుకొని, తీర్మానం చేసి, ఆమోదం కోసం రాష్ట్ర అధిష్టానంకు పంపించడం జరిగింది. ఈ విషయంలోనే జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను ఇరువర్గాలను సంప్రదించాలని సూచించిన మేరకు ఆయన ఆశావాహులను ఆహ్వానించినట్లు తెలిసింది.

## దళితున్ని ముఖ్యమంత్రి చేస్తామన్న వారికే మద్దతు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పిన కెసిఆర్ మోసం చేశారని మాదిగ మేధావుల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఈర్ల సురేందర్ అన్నారు. మాదిగల మేనిఫెస్టోను రూపొందించాలని కోరుతూ రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్‌కు వినతి పత్రాన్ని సమర్పిం చారు. అనంతరం సురేందర్ మాట్లాడుతూ మాదిగ అభ్యర్థిని ముఖ్యమంత్రిగా ప్రకటించా లని, లేని పక్షంలో ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రిత్వ శాఖలను మాదిగలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ రిజర్వ్ స్థానాల్లో 60శాతం సీట్లు ఇవ్వాలని, పార్లమెంట్ నియోజక వర్గంలల కూడా ఇదే ఫార్ములా పెట్టినట్లు తెలిపారు. రేషన్ కార్డుతో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలు కల్పించడంతోపాటు 47 డిమాండ్లను అంగీకరించిన పార్టీకే తమ మద్దతు ఉంటుందని సురేందర్ స్పష్టం చేశారు.

## టపాసులు పేల్చి కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు

మెట్‌పల్లి అర్బన్ – ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ కేంద్ర బిందువుగా 26 పార్టీలు ఇండియా కూటమిగా ఏర్పడిన సందర్భంగా పట్టణంలోని పాతబస్టాండ్ వద్ద కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొమొరెడ్డి కరంచంద్ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ రహదారిపై కాంగ్రెస్ శ్రేణులు టపాసులు పేల్చి సంబురాలు జరిపారు. ఈ మేరకు కొమొరెడ్డి కరంచంద్ మాట్లాడుతూ కూటమిలోని కాంగ్రెస్ సహా వివిధ పార్టీలు 16 రాష్ట్రాలలో అధికారంలో ఉన్నాయని రాబోయే రోజుల్లోఈ కూటమి ఎన్డియేను ఓడిస్తుందని ప్రజలు కాంగ్రెస్ పాలనను కోరుకుంటున్నారాని తెలిపారు. ఇందుకు నిదర్శనం కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపేనని తెలిపారు. కేంద్రం, రాష్ట్రంలో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని ప్రతి కార్యకర్త కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎర్రోల్ల హనుమండ్లు యాదవ్, యామ రాజయ్య, ప్రణయ్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

కోరుట్ల, ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా పర్యటనలో భాగంగా మంత్రి కేటీఆర్ రాహుల్ గాంధీపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మను మంగళవారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి.అజీంలు మాట్లాడుతూ ప్రధానమంత్రి పదవిని వదులుకున్న రాహుల్‌గాంధీ ఎక్కడ, ముఖ్యమంత్రి పదవి కోసం పాకులాడుతున్న నీవెక్కడ అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ రాళ్లు తెచ్చి పోయిపెట్టి కట్టెలు తెచ్చి వంట చేశాకా మీరు వచ్చి తింటున్నారని, రాహుల్‌గాంధీపై మాట్లాడే అర్హత కేటీఆర్‌కు లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు వెగ్యారపు శ్రీహరి, ఎస్సీసెల్ మండలాధ్యక్షుడు పంబల శంకర్, కలిగోట ఉప సర్పంచ్ మార్కం రాజేశం, ఊరుమల్ల కృష్ణమాచారి, ఎన్ఎస్‌యూఐ ఉపాధ్యక్షుడు దొమ్మటి అర్జున్‌గౌడ్, వెలిచాల హన్మండ్లు, కంటె రాజం, నవీన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రామంచ ప్రభుత్వ పాఠశాలలో ప్రమాదకరంగా బోరుబావి

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలం రామంచ గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో బోరుబావి ప్రమాదకరంగా విద్యార్థుల తిరిగే ప్రదేశంలో ఉన్న దృశ్యం సోమవారం రోజున ప్రభాతవార్త కెమెరాకు చిక్కడంతో క్లిక్ అనిపించడం జరిగింది. బోరుబావి ఉపయోగంలో లేకుండా విద్యుత్ వైర్లు మాత్రం బయటకు కనిపిస్తున్నాయి. బోరుబావి ఉపయోగం లేనప్పుడు విద్యార్థులు భయపడకుండా, రక్షణ నిమిత్తం దానిపై ఏదైనా కప్పి ఉంచాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## జూలపల్లి వాసికి జానపద యువ కళారత్న పురస్కారం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



హైదరాబాద్ సుందరయ్య కళానిల యంలో ఆదివారం సర్వేజనా సుఖినోభవంతు అవార్డ్సు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన మల్లారపు మహేష్ డప్పు వాయిద్య కళాకారుడికి సర్వే జనా సుఖినోభవంతు అవార్డులో జానపద యువ కళా రత్న పురస్కారం 2023ను అందజేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలవడంతో ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మలారపు మహేష్‌ను అభినందించారు. కార్యక్రమంలో కొప్పర్తి సురేందర్, మొగిలి రాకేష్, బండారి సాయి కుమార్, దిడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు. జిల్లాలో యువ కళాకారుడికి పురస్కారం రావడం పట్ల పలువురు కళాకారులు హర్షం వ్యక్తం చేశారు.

## వివాదాలను ప్రజలు సామరస్యంగా పరిష్కరించుకోవాలి

వీణవంక, ప్రభాత వార్త:

మండలంలో ప్రజలు తమ వివాదాలను సామరస్యంగా పరిష్కరించుకుని బలగం సినిమా వలే ఉండాలని హుజురాబాద్ ఏసిపి ఎల్. జీవన్ రెడ్డి అన్నారు. సాధారణ తనిఖీలో భాగంగా మంగళవారం ఆయన వీణవంక పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి కేసుల పురోగతితో పాటు సిబ్బంది పని తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు కోసం నిరంతరం శాంతి భద్రత లే ధ్యేయంగా పోలీసులు పని చేస్తున్నారన్నారు. గ్రామాల్లో ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరిగినప్పుడు సమాచారం అందించాలని, అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అన్నారు. గ్రామాల్లో ఎలాంటి అత్యవసర పరిస్థితులు సంభవించినప్పుడు 100 కు డయల్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శాంతి భద్రతలకు ప్రజలు సహకారం అందించాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐ ఎండి. ఆసిఫ్, పోలీసులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## కిరణ్ భౌతికకాయానికి నివాళులు



కోరుట్ల, ప్రభాతవార్త

దిశ పత్రిక ఆర్సీ కోరుట్ల ఇంచార్జి గుండేటి కిరణ్ కుమార్ గుండెపోటుతో మరణించగా, ఆయన భౌతిక కాయానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ సంజయ్‌కుమార్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్‌కుమార్, మున్సిపల్ ఛైర్మెన్ అన్నం లావణ్య, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ గడ్డమీది పవన్‌లు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం అంతిమ యాత్రలో పాల్గొని ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అలాగే బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండలాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, కొంతం రాజం, ఉపాధ్యక్షులు ఎంఎ.నయీం, యూత్ కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు రిజ్వాన్, బీజేపీ పట్టణాధ్యక్షుడు టివి.శేఖర్‌లతో పాటూ పలు పార్టీలకు చెందిన నాయకులు పరామర్శించారు.

## నోట్‌బుక్స్ అందజేత

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



మండలంలోని అయిలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు ఆదర్శ మోటర్స్ ఆధ్వర్యంలో సంస్థ ప్రతినిధులు పడాల నారాయణగౌడ్ నోట్‌బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటుబుక్స్ అందజేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాటికొండ ప్రవీణ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల ఐక్య పోరాటాల ఫలితమే వేతనాల పెంపు

కోరుట్ల, ప్రభాతవార్త



రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఇచ్చిన హామీ మేరకు మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె తాత్కాలికంగా విరమిస్తున్నట్లు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు అన్నారు. స్థానిక సి.ప్రభాకర్ భవన్‌లో జరిగిన మిడ్ డే మీల్స్ వర్కర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు ఈ నెల 10నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె చేపట్టామన్నారు. సీయం కేసీఆర్ కార్మికులకు జీఓ జారీ చేసి దానిని అమలు చేయమని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కోరగా జూలై నుండి పెరిగిన 3వేలు చెల్లిస్తామని ప్రకటించామన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం నేతలు కొంక భాగ్య, సంగెం పద్మ, పరమేశ్వరి, హారిక, సునందద, పద్మ, అబుదాబేగం, సాయమ్మ, మణుగూరు హన్మంతు, దశరథం తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## అదనపు కలెక్టర్ దివాకర్‌ను కలిసిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్‌గా నూతనంగా నియామకం అయిన దివాకర్‌ను మంగళవారం తన కార్యాలయంలో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## తపస్ సంతకాల సేకరణ ఉద్యమం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



విద్యారంగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికై మంగళవారం నుండి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పలు పాఠశాలల్లో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా తపస్ జిల్లా అధ్యక్షుడు బోనగిరి దేవయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో పిఆర్సీ కమిటీ వెంటనే నియమించాలని సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు.ఉపాధ్యాయులను సేకరించిన సంతకాలను ఈనెల 22న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మెయిల్ ద్వారా పంపనున్నట్లు వారు వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బోనగిరి దేవయ్య,జగిత్యాల అర్బన్ మండల అధ్యక్షుడు ఎస్.రాజేంధర్,జిల్లా నాయకులు తీగల శ్రీనివాస్,బి.సురేంధర్,తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ పరిహారం అందజేయాలని కలెక్టర్‌కు వినతి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా పరిధిలో ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద బాధితులకు అందవలసిన రిలీఫ్ ఫండ్ (రిహాబిలిటేషన్ ఆఫ్ ఎస్సీ/ఎస్టీ ప్రివేన్షన్ ఆఫ్ అట్రాసిటీ యాక్ట్-1989) దాదాపుగా 263కి ఇప్పటి వరకు అందలేదు.కావున జిల్లా కలెక్టరు ఈ విషయంపై ప్రత్యేకంగా దృష్టి సారించి,చొరవ తీసుకొని బాధితులకు అందవలసిన పరిహారం విడుదల చేసి బాధితులకు న్యాయం చేయవలసిందిగా షెడ్యూల్డ్ ట్రైబ్స్ వెల్ఫేర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నునావత్ దేవదాస్ నాయక్ (హైకోర్టు అడ్వకేట్) కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

## శేఖర్‌ను పరామర్శించిన మాజీ జెడ్పీచైర్‌పర్సన్ తుల ఉమ

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



బిజెపి నాయకులు ఎల్. శేఖర్ తండ్రి ఎల్‌జి రామ్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా,వారి కుటుంబ సభ్యు లను స్వగృహంలో మాజీ జెడ్పి చైర్‌పర్సన్ తుల ఉమతో కలిసి పరామర్శించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్.వెంట బిజెపి జగిత్యాల పట్టణ అధ్యక్షులు వీరబత్తిని అనిల్‌కుమార్,నలువాల అశోక్,గుంటి గంగారాం,మల్లేషం, తదితరులు ఉన్నారు.

# రైతాంగ సంక్షేమమే సిఎం కెసిఆర్ ధ్యేయం

**-బిఆర్‌ఎస్ ప్రభుత్వంలోనే తెలంగాణ అభివృద్ధి**

**-తెలంగాణలో తాగు,సాగు నీటికి డోక లేదు**

**-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



రైతాంగ సంక్షేమమే సిఎం కెసిఆర్ ధ్యేయమని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల రూరల్ మండల కల్లెడ గ్రామంలో మంగళవారం రైతు వేదిక వద్ద కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా రైతులతో కలిసి సమావేశం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక విధానాలపై రైతులతో కలిసి చర్చించి,నిరసన తెలిపిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు ఆకలి చావులకు కారణం కాంగ్రెస్ పార్టీ అని,గుల్లపేట్‌లో చెక్‌డ్యాం మత్తడి పారుతుందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.కాంగ్రెస్,బిజెపి రెండు రైతుల పాలిట రాబందుల్లా తయార య్యారు అని అన్నారు.తెలంగాణ రాకముందు వచ్చిన తర్వాత రాష్ట్రం అన్ని రంగాల్లో కరెంటు, విద్య,వ్యవసాయం,వైద్యం,పెన్సన్,కుల వృత్తులు అన్నింట్లో తెలంగాణ అభివృద్ధి చెందిందన్నారు.కల్లెడ రైతువేదిక క్లస్టర్ గ్రామాల్లో 5200 ఎకరాలలో పంటల సాగు అవుతుందని,గతంలో కంటే 2300 ఎకరాల్లో విస్తీర్ణం పెరిగిందని,క్లస్టర్ గ్రామాల్లో ఇప్పటి వరకు 21 కోట్ల 26 లక్షల రైతుబంధు జమ అయ్యాయని,రైతు ఏ కారణంతో మరణించిన కల్లెడ క్లస్టర్ 2 కోట్ల 85 లక్షల రూపాయలు రైతుభీమా మరణించిన రైతు కుటుంబాల ఖాతాల్లో జమ అయ్యాయని అన్నారు.కాళేశ్వరం దండగ అనే నాయకులకు రైతులు బుద్ది చెప్పాలన్నారు.కెసిఆర్ పథకాలు దేశంలో ఎక్కడా అమలు కావడం లేదని,ఈ క్లస్టర్ గ్రామాల్లో గతానికి ఇప్పటికీ 2వేల ఎకరాలు విస్తీర్ణం ఎలా పెరిగిందని ప్రశ్న వేసుకోవాలని అన్నారు.మోగులకు రైతులు ముఖం పెట్టకుండా,కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి పడమర నుండి తూర్పుకు నీరు పారిస్తున్న అపార భగీరథుడు కెసిఆర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి రాజేంద్రప్రసాద్,రైతుబంధు సమితి మండల కన్వీనర్ నక్కల రవీంధర్‌రెడ్డి,జిల్లారైతుబంధు సభ్యులు బాల ముకుందం,ప్యాక్స్ చైర్మన్ సందీప్‌రావు, సర్పంచ్‌లు,ఎంపిటిసిలు,ఉప సర్పంచ్‌లు, నాయకులు,రైతులు పాల్గొన్నారు.

# గల్ఫ్‌లో ఉన్న రైతులకు రైతుభీమా వర్తింపజేయాలి

**టిపిసిసి ఎన్నారై సెల్ కన్వీనర్ డా.షేక్ చాంద్‌పాషా**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

బతుకుదెరువు కోసం పంట పొలాలను వదిలి ఎడారి గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన సన్నకారు, చిన్నకారు రైతులకు రైతుభీమా వర్తింపజేయాలని టిపిసిసి ఎన్నారై సెల్ కన్వీనర్ డా.షేక్ చాంద్‌పాషా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం హైదరాబాద్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గాంధీభవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. రేషన్‌కార్డుల్లో పేరు లేనందున బిసి చేతివృత్తుల లక్ష సాయం పథకానికి గల్ఫ్ రిటనీలు ధరఖాస్తు చేసుకోలేకపోయారని టిపిసిసి గల్ఫ్ ఎన్నారై కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి అన్నారు. రేషన్‌కార్డుల నుండి గల్ఫ్ కార్మికుల పేర్లు తొలగించడం వలన ఆరోగ్యశ్రీ తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్రానికి చెందిన సుమారు రూ.15 లక్షల మంది గల్ఫ్ దేశాలైన సౌదీ అరేబియా, యూఏఈ,ఒమాన్, ఖతర్, కువైట్, బహ్రెయిన్ దేశాలతో పాటు మలేషియా, సింగాపూర్,ఆఫ్గానిస్తాన్, ఇరాక్, లిబియా తదితర దేశాలకు ఉపాధి కోసం సమగ్ర ఎన్నారై పాలసీలో భాగంగా గల్ఫ్ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని టిపిసిసి ఎన్నారై సెల్ చైర్మన్ డా.బిఎం వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్నారైలు రాజశేఖర్‌రెడ్డి, రాఘవేంధర్,విష్ణువర్ధన్, గాల్‌రెడ్డిలు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్‌రూంలుకొత్త రేషన్‌కార్డుల పంపిణీ అందజేయాలని ఆర్డీవోకు వినతి

జగిత్యాల,ప్రభాతవార్త :



అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్‌రూంలు 9 సంవత్సరాలుగా కొత్త రేషన్‌కార్డుల పంపిణీ చేయకపోవడంతో ఎన్నో నిరుపేద కుటుంబాలు ప్రభుత్వ పథకాలకు,ఇతర సౌకర్యాలకు దూరమవుతున్నారని,వెంటనే రేషన్‌కార్డుల పంపిణీ చేయ్యాలని మంగళవారం ఆర్డీవో జగిత్యాల ఏవోకు భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యాక్షులు ఎసిఎస్ రాజు ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలోని ఇండ్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూంలను,రేషన్‌కార్డుల పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు.నిరుపేదల సొంత ఇంటి కలను సాకారం చేసే ఉద్దేశ్యంతో ప్రభుత్వం నూకపెల్లిలో జగిత్యాల పట్టణ నిరుపేదల కోసం నిర్మించిన డబుల్‌బెడ్ రూములను పంపిణీ చేయకుండా ఆలస్యం చేస్తున్నారన్నారు.గత తొమ్మిది సంవత్సరాలుగా ఇండ్లు లేని నిరుపేద ప్రజలు ప్రభుత్వం ఇచ్చే ఇండ్ల కోసం ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారన్నారు.అదేవిధంగా గత 9 ఏండ్లుగా కొత్తరేషన్‌కార్డుల పంపిణీ చేయక పోవడంతో ఎన్నో నిరుపేద కుటుంబాలు ప్రభుత్వ పథకాలకు,ఇతర సౌకర్యాలకు దూరమవుతున్నారు. వెంటనే కొత్తరేషన్ కార్డులను పంపిణీ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు ఎసిఎస్ రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశినాథం,జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్,కౌన్సిలర్ పులి శ్రీధర్,రామ,మాజీ కౌన్సిలర్‌నగేష్,వేముల దేవ రాజం,బశెట్టి దుబ్బరాజం,గదసు భూమయ్య, షీలా గంగారాం,బోగ దేవయ్య,వనమల సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# నీటిని వృధా చేయవద్దు

**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



నీటిని వృధా చేయవద్దని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.నీటి వినియోగం,పారిశుద్ధ్యం,పరిశుభ్రత తదితర అంశాలపై ఎపి-మాస్,మెప్మా సంయుక్తంగా నిర్వహించిన రెండవ రోజు వర్క్ షాప్ స్థానిక జగిత్యాల మున్సిపల్ సమావేశ మందిరంలో జరిగింది.ఇట్టి కార్యక్రమానికి జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నీటి వినియోగం,పారిశుద్ధ్యం అంశంపై మహిళా అభివృద్ధి సొసైటీ మహిళా సంఘాలకు అవగాహన కల్పించడం హర్షనీయమని,ప్రభుత్వ కార్యక్రమాలను, పథకాలను మహిళా సభ్యులకు తెలియజేస్తూ, వారికి నీటి వినియోగం,పరిశుభ్రతపై మెప్మా ఆర్పీల కృషిని అభినందించారు.ఎపి-మాస్ ప్రతినిధి బ్రహ్మాచారి నీటి వినియోగం,పారిశుద్ధ్యం, పరిశుభ్రత ప్రతి ఒక్కరికి బాధ్యత అని నీటిని వృధా చేయకుండా ఒడిసి పట్టుకొని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ప్రతి ఒక్కరి ఇండ్లలో ఉన్న సౌచాలయంను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సౌచాలయం నిర్మాణం మరమ్మత్తులకు,ఇతర త్రాగునీటి సౌకర్యమునకు ఎపి-మాస్ సంస్థ నుండి రుణం ఇప్పించగలమని అట్టి రుణమను వాయిదా రూపంలో చెల్లించవచ్చుని రిజిస్ట్రేషన్ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ రాజేశ్వర్,ఎఈ శ్రీనివాస్‌గౌడ్, మెప్మా డిఎంసి సునీత,టిఎంసి రజిత,సిఓలు రాధా నాగరాణి,మెప్మా రిసోర్స్ పర్సన్‌లు పాల్గొన్నారు.



మెటుపల్లి వార్త

## సమస్యలు పరిష్కారించాలని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా




మల్లాపూర్ - ప్రభాతవార్త :

ఎస్టి మిని గురుకుల ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ మల్లాపూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ శ్రావణికి వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ 24సం.లుగా అతి తక్కువ వేతనంతో తాము విధులు నిర్వహిస్తున్నామని తమకు పిఆర్సీ అమలు చేయాలని ప్రభుత్వానికి విన్నవించినా పట్టించుకోవడం లేదని అవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టి మిని గురుకుల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## హోటల్స్, బేకరిలలో ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు

మల్లాపూర్ - ప్రభాతవార్త :



కల్తీ నూనె వినియోగిస్తున్నారాన్న సమాచారం మేరకు మల్లాపూర్ మండల కేంద్రంలోని భరతమాత విగ్రహం సమీపంలో హోటళ్ళు, బేకరిలలో మంగళవారం ఫుడ్ ఇన్స్ పెక్టర్ ఆధ్వర్యంలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈమేరకు రాజస్థాన్ హోటల్‌లోని కొన్ని రకాల స్వీట్లను సేకరించి తనిఖీ నిమిత్తం హైదరాబాద్‌లోని బోర్డు ల్యాబ్‌కు పంపించారు. అనంతరం ఫుడ్ ఇన్స్ పెక్టర్ అనూష మాట్లాడుతూ కల్తీ నూనె, అపరిశుభ్రత వాతావరణంలో హోటల్స్, బేకరిలలో ఆహార పదార్థాలు తయారు చేసి అమ్మినట్లయితే సీజ్ చేసి యాజమానులపై కేసు నమోదు చేస్తామని తెలిపారు.

## చిట్టాపూర్ ప్రభుత్వ పాఠశాలలో పట్టణోత్సవం

మల్లాపూర్ - ప్రభాతవార్త :



ప్రాథమిక పాఠశాలలో పట్టణోత్స వంలో భాగంగా మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పట్టణోత్స వం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ పట్టణాత్సో వాన్ని పురష్కరించుకుని అన్ని తరగతుల విద్యార్థులకు ప్రతిరోజు గంటపాటు పట్టణోత్స వ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జీవన్, గోవర్ధన్, సుమలత, దివ్య, విద్యాకమిటి సభ్యులు విష్ణువర్ధన్, రాజుకొండ, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## సీత్ల పండుగలో బిజెపి రాష్ట్ర నాయకుడు

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

మెట్‌పల్లి మండలంలోని కెసిఆర్ తండాలో సీత్ల పండుగకు మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్‌కుమార్ మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని గ్రామ ప్రజలతో కలిసి దర్శించుకున్నారు. వారి వెంట బిజెపి మెట్‌పల్లి మండలాద్యక్షుడు కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి, బిజెవైఎం జిల్లా కార్యదర్శి సాగే మహేష్, మెట్‌పల్లి పట్టణా బిజెవైఎం కార్యదర్శి తిరుమల్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమం ఆలోచించే నాయకుడు సిఎం కెసిఆర్

**-బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు డా.కల్వకుంట్ల సంజయ్**

మల్లాపూర్ - ప్రభాతవార్త :

ఎల్లప్పుడు రైతు సంక్షేమం ఆలోచించే నాయకుడు సిఎం కెసిఆర్ అని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తనయుడు, బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు డా.కల్వకుంట్ల సంజయ్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన రైతు సదస్సులో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దండగ చేసిన వ్యవసాయాన్ని పండుగ చేసింది కెసిఆర్ అని తెలియకపోతే తెలుసుకోవాలని కాం గ్రెస్ నాయకులకు హితవు పలికారు. ఏనాడైనా రైతుల పంటలకు కాంగ్రెస్ పాలనలో నీళ్ళు అందజేయాలని కలలోనైనా అనుకున్నారా అని ప్రశ్నించారు. ఇప్పుడు సిఎం కెసిఆర్ పాలనలో విద్యుత్ సరఫరాతో పంటలు బాగా పండుతున్నాయని రేవంత్ రెడ్డి రైతులు వేసిన పంటలకు 3గం.ల విద్యుత్ సరఫరా సరిపోతుందనడంరైతులను దిక్కరించడమేనని ఇందుకు రేవంత్‌రెడ్డి వెంటనే రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులెప్పుడు కెసిఆర్ వెంటే ఉంటారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మండల జడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి కాటిపెల్లి సరోజన ఆదిరెడ్డి, వైస్ ఎంపిపి నాగేష్,



జగిత్యాల జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు చీటి వెంకట్రావు, మండలాధ్యక్షుడు కొమ్ముల జీవన్‌రెడి డ, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, ఎంపిటిసిలు, రైతు నాయకులు, బిఆర్ఎస్ నాయకులు,త దితరులు పాల్గొన్నారు.

# అసలైన జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూం ఇళ్ళను మంజూరు చేయాలి

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



అసలైన జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూం ఇళ్ళను వెంటనే మంజూరు చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు అందె మారుతి డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం నుండి జర్నలిస్టులు ప్రజలకు,ప్రభుత్వంకు మధ్య వారధిగా ఉంటూ అహర్నిశలు కష్టపడుతున్నారాని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారికి డబుల్ బెడ్ రూం ఇళ్ళు ఇస్తున్నట్లు ఇచ్చి, కొందరితో రెండు లక్షల యాభై వేల రూపాయలు వసూలు చేయడం దారుణమని తెలిపారు. డబుల్ బెడ్ రూం అందని వారిలో దాదాపు 30సం.ల నుండి ప్రధాన పత్రికలు, ప్రధాన మీడియా ఛానళ్ళలో పనిచేస్తున్న జర్నలిస్టులే ఉన్నారాని తెలిపారు. అర్హులైన సీనియర్ జర్నలిస్టులకు వెంటనే ఉచితంగా డబుల్‌బెడ్ రూం ఇళ్ళు ఖచ్చితంగా కేటాయించాలని డిమాండ్ చేవారు. రాబోయే రోజుల్లో కా ంగ్రెస్ ప్రభుత్వమే ఆధికారంలోకి వస్తుందని కాంగ్రెస్ పాలనలో నాయకుడు జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని జర్నలిస్టులందరికి ఉచితంగా డబుల్ బెడ్ రూం ఇళ్ళు ఖచ్చితంగా కేటాయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మండల ఉపాధ్యక్షుడు ఇల్లెందుల రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి కంబ సురేష్, ఎస్సి సెల్ పట్టణాధ్యక్షుడు దాసరి నరేష్ పాల్గొన్నారు.

# వర్షంలో సైతం ప్రజాసేవే లక్ష్యం

**-నాడు కష్టాలు కన్నీళ్ళు...నేడు చిరు నవ్వులు**

**- మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**

తిమ్మాపూర్ ,ప్రభాత వార్త:

నాడు కష్టాలు కన్నీళ్ల కరువుతో అల్లాడిన తెలంగాణ,నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో పచ్చని పంటలు,చిరు నవ్వులతో రాష్ట్రం కళకళలాడుతుందని రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్ ,మానకొండూర్ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సంతోషం వ్యక్తం చేశారు. మానకొండూర్ నియోజకవర్గంలోని తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం ఆయన వర్షంలో సైతం గ్రామంలో విస్తృతంగా పర్యటిస్తూ పలు అభివృద్ధి పనులను ప్రారంబించి శంకుస్థాపనలు చేశారు. ముందుగా గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని, శాలివాహన సంఘ భవనాలను ప్రారంబించారు.అనంతరం రూ.50 అక్షల నిధులతో మహిళా సంంఘం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,మాల సంఘం,మైనార్టీ సంఘం నూతన భవనాలతో పాటుగా అంబేద్కర్ సంఘం భవన ప్రహారీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.అసాధ్యాన్ని సుసాధ్యం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఒక నమూనాగా నిలిపిన ఘనత బీ.ఆర్ ఎస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు.నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సేవకే జీవితాన్ని అంకితం చేస్తున్న తనపై పనికి మాలిన పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని ఎమ్మెల్యే రసమయి మానకొండూర్ ప్రజలకు,బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేడి



అంజయ్య,ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్,ఎంపీడీఓ రవిందర్ రెడ్డి,రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావులరమేష్ మాజీ యంపీపీ బూడిద ప్రేమలతావేణుకుమార్,గ్రామ శాఖ అధ్యక్షులు పారునంది జలపతి పాల్గొన్నారు.

## ప్రజల ఇబ్బందులు పట్టించుకోని ఎమ్మెల్యే, మేయర్

**- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం ప్రజల ఇబ్బందులను స్థానిక ఎమ్మెల్యే, మేయర్‌లు పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక సప్తగిరి కాలనీలో రోడ్లు, డ్రైనేజీ సరిగా లేకపోవడంతో వర్షానికి గుంతలు పడిన రోడ్లపై వర్షపు నీరు నిలిచి రాకపోలకలకు ఇబ్బందిగా ఉందని, వెంటనే రోడ్డు వేసి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రామగుండం మున్సిపల్ కార ఒపరేషన్‌ను అభివృద్ధి చేస్తున్నామని గొప్పలు చెప్పుకునే ఎమ్మెల్యే, మేయర్ ఒకసారి సప్తగిరి కాలనీ రోడ్లను పరిశీలించాలని డిమాండ్ చేశారు. కాలనీ ప్రజలు బయటకు వెళ్లలేని పరిస్థితుల్లో ఉన్నారని, పూర్తిగా రోడ్డు బురదమయమై రాకపోకలకు ఇబ్బందిగా ఉందని, వెంటనే రోడ్డు వేసి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలిపారు.

## నూతన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను కలిసిన టిజిఓ సంఘం అధ్యక్షుడు తూము రవీందర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



నూతన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను జిల్లా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు తూము రవీందర్ సంఘం సభ్యులతో కలిసి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో నూతన జిల్లా కలెక్టర్‌ను జిల్లా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం సభ్యులు కలిసి సన్మానించారు. పెద్దపల్లి జిల్లా పరిపాలనలో అధికారులు సంపూర్ణ సహకారం అందజేస్తామని జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు తూము రవీందర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలులో చిత్తశుద్ధితో అధికారులు కృషి చేస్తున్నారని, ఇదే స్ఫూర్తితో భవిష్యత్‌లో సైతం ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా పని చేయాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్‌లు వేణుగోపాల్ రావు, అలివేణి, వైస్ ప్రెసిడెంట్ కవిత, రమేష్, ఈసి మెంబర్ శ్రీనివాస్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# అన్యాయాలపై రైతు వేదికల వద్ద రణం చేయండి

**- రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్**

**సిరిసిల్ల బ్యూరో, జూలై 18, ప్రభాతవార్త**



ఇప్పటి వరకు తప్పించుకు తిరిగిన గులాబీ గద్దలు మీ వద్దకు వస్తున్నాయని జరిగిన అన్యాయాలపై రైతు వేదికల వద్ద రణం చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ రైతులకు పిలుపునిచ్చారు. రైతులు తమ హక్కుల కోసం ద్రోహులను నిలదీయాలని తెలిపారు. రైతులు కష్టాల్లో ఉన్నపుడు, కల్లాల్లో పడిగాపులు పడినప్పుడు, వర్షాలతో నష్టపోయినపుడు, తాలు తరుగు పేరుతో రైస్ మిల్లర్లు వ్యాపారులు క్వింటాలుకు 10 కిలోలు కోత పెట్టి మీ కష్టాన్ని దోచినపుడు, రు ణమాఫీ కాక బ్యాంకులు మీ పేర్లను ఎగవేత దారులుగా ప్రకటించి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసినపుడు ఈ గులాభీ పార్టీ నాయకులు ఒక్కసారైన వచ్చి కనీసం ఓదార్చలేదని తెలిపారు. వ్యవసాయం నమ్ముకుని బతుకు తుంటే దరణి తెచ్చి గత్తర లేపిండని రాత్రికి రాత్రి కంప్యూటర్లో పేర్లను మార్చి లక్షల ఎకరాలను కాజేశారని ఆది శ్రీనివాస్ ఆరోపించారు. వరి వేస్తే ఉరి అన్నోడిని మర్చిపోదామా అని ప్రశ్నించారు. గత తొమ్మిది సంవత్సరాలు రైతులను కాల్చుకుతిన్న గులాబి గద్దలు ఉచిత కరంట్ పేరు మీద రాజకీయాలు చేయడానికి ఇండ్ల వద్దకే వస్తున్నారని ఉచిత కరంట్ ఎన్ని గంటలు ఇస్తున్నారో రైతులకు తెలుసునని వాళ్ల చెప్పే మాటలకు మోసపోకుండ నిలదీయాలని పిలుపునిచ్చారు. రైతులకు జరుగుతున్న అన్యాయాలపై రైతు వేదికల వద్దకు వచ్చే నాయకులను నిలదీయాలని ఇదే చివరి అవకాశామని రైతులు జారవిడుచుకోవద్దని ఆయన కోరారు.

# బిఆర్ఎస్ కార్యక్రమాలకు ఆకర్షితులయ్యే పార్టీలో చేరికలు

**- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**



సిఎం కెసిఆర్ తెలంగాణలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులయ్యే వివిధ పార్టీల నుంచి బిఆర్ఎస్‌లో చేరుతున్నారని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం వెన్నంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంబాడి తిరుపతి, బండి సదానందం, పనాస రాజేందర్, కారుకూరి రాజేశం, తిలక్, శ్రీనివాస్, లచ్చయ్య, రవీందర్, రాజేశం, వీరయ్య, శ్రీనివాస్, మొగిలి, ప్రశాంత్, లింగయ్య, బుచ్చయ్య, మధూకర్, మొండయ్య, రవి, రవీందర్, సమ్మయ్య, బాలమల్లు, ప్రేమయ్య, రాజయ్య, వెంకటేష్, సతీష్, కిరణ్, నరేష్, రవి, చందులు పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరగా, వారికి ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జడ్పిటిసి వంగల తిరుపతి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గొడుగు రాజకొమురయ్య, పిఎసిఎస్ చైర్మన్ గజవెల్లి పురుషోత్తం, పెద్దపల్లి ఎంపిపి బండారి స్రవంతి శ్రీనివాస్, సర్పంచ్ కాసం శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసి జెట్టి దేవేందర్, కన్వీనర్ మొదుదుల రాజ్‌కుమార్, మాజీ సర్పంచ్ వెలుతురు రమేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, ఉప సర్పంచ్ బీసగోని రమేష్, కరబూజ శ్రీనివాస్, బండి రమేష్, తమ్మిశెట్టి నాగభూషణం తదితరులున్నారు.

## తాత్కాలికంగా దీక్ష విరమించిన మధ్యాహ్న భోజన కార్మికులు

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**



పెండింగ్ బిల్లుల విడుదల ప్రకటనతో మధ్యాహ్న భోజన కార్మికులు తాత్కలికంగా దీక్షను విరమించినట్లు ఎఐటియుసి పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ తెలిపారు. ఎఐటియుసి అనుబంధ తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ పెద్దపల్లి జిల్లా సమితి సమావేశం పూసాల రమేష్ అధ్యక్షతన మంగళవారం జరిగింది. సమావేశంకు ఎఐటియుసి పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ హాజరై మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్‌కు వేతనాలు పెంపుదల, పెండింగ్ బిల్లుల అమలు కోసం ఈనెల 10వ తేదీ నుంచి నిరవధిక సమ్మెలో ఉండి 13వ తేదీన ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు ఓదెల రమేష్, లావణ్య, లీలావతి, తిరుపతి, గట్టయ్య, స్వరూప, సుమలత, సత్తెక్క, సరోజన, కళావతి, మంగ, జుబేదా, ఫాతిమా బేగం తదితరులున్నారు.

## మేయర్‌ను పరామర్శించిన మంత్రి

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



రామగుండం మేయర్ డాక్టర్‌బంగి అనిల్ కుమార్ మామ రాజయ్య ఇటీవల మృతి చెందగా, మంగళవారం గోదావరిఖనిలోని ఓ పంక్షన్ హాల్‌లో నిర్వహించి దశ దిన కర్మ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్‌ను, ఆయన కుటుంబ సభ్యులు పరామర్శించారు.

## పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న చర్యలు తీసుకోవాలి

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



రామగుండం నియోజక వర్గంలో గత రెండు, మూడు రోజుల నుంచి పార్టీ వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొంటున్న జడ్పిటిసి కందుల సంధ్యారాణి, కార్పొరేటర్ పాతపల్లి లక్ష్మి ఎల్లయ్య, మాజీ మేయర్ కొంకటి లక్ష్మినారాయణ, టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, కేశోరాం గుర్తింపు సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డిలపై చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ను రామగుండం నియోజక వర్గ దళిత బంధు లబ్ధిదారులు కోరారు. మంగళవారం స్థానిక తిలక్ నగర్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో దళిత బంధు లబ్ధిదారుల సమావేశం నిర్వహించారు. రామగుండం ఎమ్మెల్యే చందర్‌ను చులకన చేసి, ఈ ప్రాంతంలో ప్రతిపక్షాలకు మేలు చేసే చర్యలకు ఐదుగురు నాయకులు ప్రవర్తిస్తున్నారని తెలిపారు. సమావేశంలో రామగుండం నియోజక వర్గం దళిత బంధు లబ్ధిదారులు నీరటి శ్రీనివాస్, ఇరుగురాళ్ల శ్రావణ్, బాసంపల్లి శ్రీనివాస్, కొలుగూరి సాయి కుమార్, లంక దాసరి హరిక్రిష్ణ, ఓదెలు, కోడి రామక్రిష్ణ, ఆయుల్ల నాగరాజు, అనంతుల రవి కుమార్, నల్లాల ప్రవీణ్ తదితరులున్నారు.

## రేపు ఖని బజార్ బంద్‌కు కాంగ్రెస్ పిలుపు

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

రేపు గురువారం గోదావరిఖని బజార్ బంద్‌కు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పిలుపునిచ్చారు. ఖని వ్యాపార కేంద్రాల్లో గజానికో గుంతలున్న రోడ్లను బాగు చేయాలని, ఈ విషయంలో పాలక పక్షంలో చలనం లేకపోవడంతో నిరసనగా వ్యాపారులు బంద్ పాటించాలని పిలుపునిచ్చారు. కరపత్రాలను పార్టీ శ్రేణుల ద్వారా మంగళవారం వ్యాపార కేంద్రాల్లో పంచారు. వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్ పాల్గొనాలని సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ చేపట్టే కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.




## కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఉచిత విద్యుత్, కరెంటు

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త ః**



కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో రైతులకు ఉచిత విద్యుత్, ఎరువులు అందించడం జరిగిందని కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు సూర దేవరాజ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో తల్లి తెలంగాణ విగ్రహం ఎదుట కేటిఆర్ దిష్టి బొమ్మను కాంగ్రెస్ నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా దేవరాజ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ పైన కేటిఆర్ చేసిన అనుచిత వాక్యలు నిరసనగా కాంగ్రెస్ పార్టీ దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగిందన్నారు. రాహుల్ గాంధీని విమర్శించే స్థాయి కేటిఆర్‌కు లేదని అన్నారు. కాంగ్రెస్ హయంలోనే రైతులకు ఉచిత విద్యుత్ సిబ్సిడిలపై ఎరువులు అందించడం జరిగిందన్నారు. రైతులకు లక్ష రుపాయల రుణామాఫి ఒకే సారి చేయడం జరిగిందన్నారు. ప్రజలు మరోసారి బిఆర్ఎస్ చేసే మోసలను నమ్మి మోసపోరాని అన్నారు. ఎస్సి సెల్ అధ్యక్షుడు బాలరాజు, మహిళ అధ్యక్షురాలు కాముని వనిత, వెంగళ అశోక్ , శ్రీరాములు, వెంకటేశం, చంద్రం, శ్రీనివాస్‌రెడ్డి, భాను, కళ్యాణ్, చక్రవర్తి, రియాజ్, గంభీరావుపేట ప్రశాంత్, మల్లేశం, వెంకటేశం, బాలరాజ్, మోసిన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీని కేటిఆర్ విమర్శించడం తగదు

**వీణవంక, ప్రభాత వార్త:**



కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి కేటిఆర్ విమర్శించడం తగదని మండల కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షులు హుస్సేన్ అన్నారు. మంగళవారం వీణవంక కేంద్రంలో తమ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... దేశ వ్యాప్తంగా ఏకకాలంలో రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తులను చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ను ఇచ్చి విప్లవాత్మక మార్పులకు కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుట్టిందన్నారు. ఇలాంటి వ్యక్తి ని కేటిఆర్ విమర్శించడం అనర్హుడని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు జున్నుతుల మధుకర్ రెడ్డి, జయపాల్ రెడ్డి, పైడి కుమార్, రంజీత్, హరీష్ రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ సమావేశంలో వర్గీ కరణ బిల్లును ప్రవేశ పెట్టాలి

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

వర్షాకాల పార్లమెంట్ సమావేశంలో ఎసీ సవర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టి చట్టబద్ధ కల్పించాలని ఎంఆర్‌పిఎస్ రామగుండంనియోజక వర్గ ఇన్‌ఛార్జి గుండ్ల రాకేష్ డిమాండ్ చేశారు. 38వ డివిజన్‌లో ప్రసాద్ అధ్యక్షతన సోమవారం రాత్రి జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా 38వ డివిజన్ కన్వీనర్‌గా దుర్గా ప్రసాద్‌ను, కో కన్వీనర్‌గా తాండికిరణ్‌ను నియమిస్తూఉత్తర్వులు అందజేశారు. కేంద్ర ప్రభుత్వం వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టన యెడల ఆగస్టు రెండో వారంఒల మాదిగల శక్తిని బిజెపి చవి చూడాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు యశ్వంత్, విశాల్, చందు, దేవేందర్, మల్లికార్జున్, వంశీ తదితరులున్నారు.

# 50 ఏళ్ళ కాంగ్రెస్ పాలనలో రైతు ఆత్మహత్యలు మరిచారా ?

**వ్యవసాయంపై అవగాహన లేని రేవంత్‌రెడ్డి మాటలు హాస్యాస్పదం**

**ఆరు గ్రామాల్లో పంచాయితీ భవన నిర్మాణాలకు భూమి పూజ**

**అభివృద్ధి పనుల్లో మండలంలో రోజంతా ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్**



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** 50 ఏళ్ళ పరిపాలనలో కాంగ్రెస్ పార్టీ దేశానికి, రాష్ట్రానికి ఏమి చేసిందో చెప్పాలని, మీ హయాంలో ఎన్ని రైతు ఆత్మహత్యలు జరిగాయో మరిచారా ? సాగునీటికి, త్రాగునీటికి, విద్యుత్ సమస్యలతో రైతులు, ప్రజలు ఎన్ని కష్టాలు పడ్డారో, వ్యవసాయదారులు యూరియా కోసం క్యూలైన్లో చెప్పులు విడిచింది నిజం కాదా ? ఇలా చెప్పుకుంటూ పోతే 50 ఏళ్ళ పరిపాలన కాలాన్ని చీకటి రోజులుగా చెప్పుకోవచ్చు అని, వ్యవసాయం మీద, రైతుల మీద అవగాహన లేని రేవంత్‌రెడ్డి మాటలు హాస్యాస్పదం అని హుస్నాబాద్ నియోజక వర్గ ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్ అన్నారు. చిగురుమామిడి మండలంలో మంగళవారం రోజున జరిగిన వివిధ అభివృద్ధి పనుల్లో రోజంతా పాల్గొన్న ఎమ్మెల్యే నవాబుపేట, సీతారాంపూర్, లంబాడిపల్లి, గాగిరెడ్డిపల్లి, గునుకులపల్లి, ముదిమాణిక్యం గ్రామాల్లో గ్రామపంచాయితీ నూతన భవనాల నిర్మాణ భూమి పూజలు చేశారు. అనంతరం మండల కేంద్రంలోని రైతు



వేదికలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ 15 మంది లబ్దిదారులకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్, తహశీల్దార్ జయంత్, ఎంపిడీఓ నర్సయ్య, ఫ్యాక్స్ చైర్మన్ జేవి రమణారెడ్డి, వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి, రైనస జిల్లా సభ్యులు సాంబారి కొమురయ్య, మండల కోఆర్డినేటర్ పెనుకుల తిరుపతి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామోజు రజిత, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, ఉపసర్పంచ్‌లు, మండల పార్టీ అధ్యక్షులు మామిడి అంజయ్య, నాయకులు కొత్త శ్రీనివాస్‌రెడ్డి, రామోజు కృష్ణమాచారి, ముక్కెర సదానందం, రాంబాబు, సర్వర్, అరుణ్ కుమార్, అన్నాండ్ల సత్యం, రాజేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**లక్ష రుణమాఫీపై కాంగ్రెస్ పార్టీ నాయకుల నిరసన ...:** నవాబుపేట రైతు వేదికలో జరుగుతున్న కార్యక్రమంలో రుణమాఫీ జాప్యంపై ఎమ్మెల్యే సమాధానం చెప్పాలంటూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. సభ మధ్యలో నుండి బయటకు వచ్చిన ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్ కాంగ్రెస్ నాయకులు అడిగిన ప్రశ్నలు విని తిరిగి వెళ్ళిపోయారు. ఒక్క సారిగా సభా ప్రాంగణమంతా ఏం జరుగుతుందో అని ఆసక్తిగా చూడటంతో, రైతు వేదిక ఆవరణం అంతా పోలీసులతో నిండిపోయింది.

# ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలి

**- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** నోడల్ అధికారులు ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష అన్నారు.మంగళవారం ఐడిఓసిలోని తన ఛాంబర్‌లో ఎన్నికల నోడల్ అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధుల నిర్వహణలో భాగంగా నోడల్ అధికారులు ప్రాథమిక సమాచారం తెలిసి ఉండాలని అన్నారు.జిల్లాలో మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ ,ట్రైనింగ్, మెటీరియల్ మేనేజ్మెంట్, రవాణా,కంప్యూటరీకరణ,సైబర్ సెక్యూరిటీ, ఐటీ,స్వీప్,శాంతి భద్రతలు సెక్యూరిటీ, ఈవిఎం మేనేజ్మెంట్,ఎంసిసి, ఖర్చుల మానిటరింగ్, బ్యాలెట్, పోస్టల్ బ్యాలెట్, మీడియా, కమ్యూనికేషన్ ప్లాన్, ఎలక్ట్రోరోల్, ఫిర్యాదులు, ఓటరు హెల్ప్ లైన్,పరిశీలకులుగా నోడల్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు.దశల వారీగా నోడల్ అధికారులను శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఎన్నికలు ప్రశాంతంగా,నిష్పక్షపాతంగా,పారదర్శకంగా సమిష్టి సహకారంతో నిర్వహించాలని అన్నారు.ప్రతి నోడల్ అధికారులు వారికి కేటాయించిన బాధ్యతలను ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుగుణంగా,నియమ నిబంధనల ప్రకారం నిర్వహించాలని అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్, రెవెన్యూ బిఎస్ లత,వివిధ శాఖలకు చెందిన నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

**- ఎస్సారెస్పీ నీటిని వెంటనే విడుదల చేయాలి - పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

**సారంగాపూర్,ప్రభాతవార్త :** నిధులు కేటాయించినా రైతు బంధు ఎందుకు అమలు చేయడం లేదని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి అన్నారు.జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ ఎనిమిదేండ్లు గడుస్తున్నా రోల్లవాగు ప్రాజెక్టుకు గేట్లు బిగించలేదని,కాళేశ్వరం ప్రాజెక్టు 2 టిఎంసిల నీటిని ఎత్తిపోసే సామార్థ్యమున్నా 1 టిఎంసియే ఎందుకు ఎత్తిపోస్తున్నారని అన్నారు.ఉచిత విద్యుత్‌పై వాస్తవాలను వక్రీకరిస్తూ కాంగ్రెస్‌పై బురదజల్లేందుకు యత్నిస్తున్నారని అన్నారు.తక్షణమే ఎస్సారెస్పీ నీటిని విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతి అంశంలో రుణమాఫీ,రైతుబంధు అమలు,పంట రుణాల కల్పన,విత్తనాలు అందుబాటులోకి తీసుకురావడంలో చివరికి సాగునీటి సరఫరాలో సైతం వైఫల్యం చెందిదని విమర్శించారు.సారంగాపూర్,బీర్‌పూర్ మండలాల్లో అసైండ్ భూములను పంట రుణాలు ఇవ్వడం లేదని,అసైండ్ భూముల రైతులకు కూడా పట్టా భూముల రైతులతో సమానంగా పంట రుణాల సౌకర్యం కల్పిస్తామని శాసనసభ వేదికగా సిఎం కెసిఆర్ ప్రకటించారని అన్నారు.విద్యుత్ సరఫరా వివాదాస్పదం కావడంతో కొంత మేరకు ప్రభుత్వంలో చలనం వచ్చి సరఫరా మెరుగుపరిచేందుకు ప్రయత్నం చేస్తోందన్నారు.పంటలకు సరిపడా విద్యుత్ సరఫరా చేయడమే బాధ్యతగా భావిస్తున్నామని చెబుతూనే మరోవైపు కాంగ్రెస్‌పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు.ఉచిత విద్యుత్ తెరపైకి తీసుకువచ్చింది కాంగ్రెస్



ప్రభుత్వమేనన్నారు.ధాన్యం సేకరణ సందర్భంగా ప్రతి క్వింటాళ్లుకు కనీసం 6 కిలోలు అదనపు తూకం వేశారన్నారు.మిల్లర్ల దోపిడికి ప్రతిరైతు ఎకరానికి రూ.2 వేలు నష్టపోయారన్నారు.రోళ్లవాగు ఆధునీకరణ ప్రారంభించకముందు బీర్‌పూర్,ధర్మపురి మండలాల రైతులు ఎప్పుడు కూడా సాగునీటికి ఇబ్బంది పడలేదన్నారు.తక్షణమే గేట్లుబిగించి,రోళ్లవాగు ఎగువ,దిగువ ప్రాంతాలకు నీరందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు.ప్రస్తుతం వర్షాభావ పరిస్థితుల్లో ఖరీఫ్ పంట అడ్వాన్స్ చేయాలని చెబుతున్నారు.ఆ మేరకు నీటిని విడుదల అడ్వాన్స్‌గా కావాలన్నారని అన్నారు.ఎస్సారెస్పీ నుండి తక్షణమే నీటిని విడుదలకు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సారంగాపూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొండ్ర రాంచంద్రారెడ్డి,బీర్‌పూర్ ఎంపిపి మసర్తి రమేష్, సత్యంరెడ్డి పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యల పరిష్కారంలో విఫలం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణిలో గత 20 ఏళ్ల నుంచి వివిధ విభాగాల్లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం పూర్తిగా విఫలం అయ్యిందని ఐఎఫ్‌టియు జాతీయ ప్రధాన కార్యదర్శి టి.శ్రీనివాస్ అన్నారు. సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం గోదావరిఖని ఐఎఫ్‌టియు కార్యాలయంలో యూనియన్ అధ్యక్షుడు డి.బ్రహ్మానందం అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, ఇతర చట్టబద్ధ హక్కులకై సింగరేణి వ్యాప్తంగా యూనియన్ ఆధ్వర్యంలో ఆగస్టు నెలలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని, కార్మిక వర్గం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు ఎ.వెంకన్న, బి.అశోక్, గౌని నాగేశ్వర్ రావు, బి.బుచ్చమ్మ, శోభ, మల్లేష్, శ్రీనివాస్ తదితరులున్నారు.




# ఉర్దూ పాఠశాలలో బోధన సిబ్బందిని నియమించాలి

**- కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఉర్దూ పాఠశాలలో ఉపాధ్యాయులను నియామకం చేపట్టి, బోధన కొనసాగించే విధంగా చర్యలు చేపట్టాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషకు మంగళవారం కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి లేఖ రాసారు. ఉపాధ్యాయుల నియామకంలో జాప్యంతో పాటు తాత్కాలికంగా నైనా కూడా ఉపాధ్యాయులను నియమించక పోవడంతో ప్రభుత్వ పాఠశాలల్లో సంబంధిత సబ్జెక్టులు బోధించే ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులకు పూర్తిస్థాయిలో విద్యాబోధన అందని పరిస్థితి నెలకొందన్నారు.విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల కేటాయింపు లేకపోవడంతో రాజ్యాంగంలో పేర్కొన్న నిర్భంధ ఉచిత విద్య విద్యార్థులకు అందని పరిస్థితి నెలకొందన్నారు.జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామంలోని ఉర్దూ మీడియం పాఠశాలలోని 150 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, పొలాస ఉర్దూ మీడియం పాఠశాలకు నాలుగేళ్లుగా సోషల్ స్టడీస్,ఫిజికల్ సైన్స్ పోస్టులు కేటాయించకపోవడంతో విద్యార్థులు చదువులో వెనకబడే ప్రమాదం ఏర్పడిందన్నారు.ఈ క్రమంలో విద్యార్థుల బోధన కోసం ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో నిధులు సమకూర్చి, తాత్కాలిక ప్రాతిపదికన సంబంధిత బోధనా ఉపాధ్యాయులను నియమించుకుని, వేతనాలు చెల్లిస్తూ,రెండేళ్ల పాటు బోధన కొనసాగించారని వెల్లడించారు.ఈ ఏడాది ముస్లిం కమిటీలో నిధుల కొరతతో బోధకులకు వేతనాలు చెల్లించలేని పరిస్థితుల్లో తాత్కాలిక ప్రాతిపదికన ఉపాధ్యాయులను నియమించుకోకపోవడంతో,పాఠశాలలో సంబంధిత సబ్జెక్టులు బోధించేందుకు పూర్తిస్థాయిలో బోధన అందని పరిస్థితి నెలకొందన్నారు.బోధకుల కొరతతో ఉర్దూ మీడియం విద్యార్థులు చదువులో వెనకబడకుండా,ఈ ఏడాది విద్యా సంవత్సరాన్ని కోల్పోకుండ,సబ్జెక్టుల బోధన సవ్యంగా సాగేలా తగిన చర్యలు చేపట్టాలని జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు ఇచ్చిన లేఖలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కోరారు.

# వెనుగుమట్ల,లక్ష్మీపూర్ గ్రామాల కులసంఘ భవనాల నిర్మాణానికి రూ.20లక్షలు

**ప్రొసిడింగ్ కాపీలను అందించిన మంత్రి కొప్పుల ఈశ్వర్**

**ధన్యవాదాలు తెలిపిన ఆయా కులసంఘ నాయకులు**



**గొల్లపల్లి,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం వెనుగుమట్ల గ్రామంలో రెడ్డి కుల సంఘ భవనం నిర్మాణానికి రూ.10 లక్షలు,లక్ష్మిపూర్ గ్రామంలో బ్యాలెన్స్ వర్క్ పద్మశాలి సంఘ భవన నిర్మాణానికి రూ.5 లక్షలు,ఎస్సీ కుల సంఘ భవన నిర్మాణానికి రూ.5 లక్షలు విలువగల ప్రొసిడింగ్ కాపీలను అందించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్.ఈ సందర్భంగా వెనుగుమట్ల, లక్ష్మిపూర్ కులసంఘాల నాయకులు,సభ్యులు మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వెనుగుమట్ల రెడ్డి కుల నాయకులు,సభ్యులు బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి ఎల్లాల రవీంధర్‌రెడ్డి, సెంబ రెడ్డి, రాంగోపాల్‌రెడ్డి, సురేంధర్‌రెడ్డి, లక్ష్మిపూర్ ఎస్సీ కుల నాయకులు,పద్మశాలి కుల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# వేములవాడ పట్టణ, రూరల్ సీఐల బదిలీ

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ పట్టణ, రూరల్ సీఐ వెంకటేష్, భన్సీలాల్‌ను బదిలీచేస్తూ ఇన్స్పెక్టర్ ఆఫ్ జనరల్ ఆఫ్ పోలీస్ చంద్రశేఖర్‌రెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఐజీ ఆఫీసులో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. కొత్తగా సిఐలను నియమించలేదు.

# స్పష్టమైన ఎలక్టోరల్ రోల్‌ను సిద్ధం చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్**

**కరీంనగర్ ప్రభాతవార్త:** రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బిఎల్ఓలు సమర్ధవంతమైన, స్పష్టమైన ఎలక్టోరల్ రోల్‌ను తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఫోటో ఎలక్టోరల్ రోల్స్ 2వ ఎస్ఎస్ఆర్ 2023 పై బూత్ స్థాయి అధికారుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. పారదర్శకమైన ఎన్నికల జాబితా తయారు చేయాలని, ఓటర్ల జాబితాలో మార్పులు చేయడంలో జాగ్రత్త వహించాలని సూచించారు. ఇంటింటి సర్వే ద్వారా ఓటర్ల జాబితాను నిర్ధారించాలని, గరుడ(బిఎల్ఓ) యాప్‌లో వివరాల నమోదు సక్రమంగా జరిగేలా చూడాలని, పోలింగ్ స్టేషన్లను సందర్శించి అన్ని సౌకర్యాలు ఉన్నాయా చూసుకోవాలని, ఇంకా ఎమైన అవసరమైతే సమకూర్చాలని తెలిపారు. పొలిటికల్ పార్టీ కార్యాలయాలకు 2 కిలోమీటర్ల దూరంలో, ఓటర్లకు సమీపంగా పోలింగ్ కేంద్రాలు ఉండేలా జాగ్రత్త వహించాలన్నారు. చనిపోయిన ఓటర్ల విషయంలో ఖచ్చితంగా మరణ ధృవీకరణ పత్రాన్ని పొంది, కుటుంబ సభ్యుల ద్వారా వాకబు చేసిన తరువాతే ఓటరు జాబితా నుండి వివరాలను తొలగించాలన్నారు. అనాధాలు, ఒంటరి, కూలీ కోసం ఊరురూ తిరిగే వారి వివరాలను కూడా సేకరించి వారి స్థిర చిరునామా ఆధారంగా ఓటరుగా నమోదు చేయాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన



ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని, పోలింగ్ కేంద్రం పరిధిలో ఓటరుగా ఉన్న ప్రతిఒక్కరి ఫోటో, వివరాలు సరిగా ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద దివ్యాంగులు, వృద్ధుల కొరకు ర్యాంపులతోపాటు ఇతర మౌళిక సదుపాయాలను ఖచ్చితంగా కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, కరీంనగర్ హుజురాబాద్ ఆర్డిఓలు ఆనంద్‌కుమార్, హరిసింగ్‌లు, ఎస్సారార్ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు మల్లారెడ్డి, శ్రీనివాస్, కలెక్టరేట్ ఎఓ జగత్‌సింగ్, అసెంబ్లీ లెవల్ మాస్టర్ ట్రైనర్లు, ఇతర ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థుల విజయదుందుభి

**- ఇండియన్ మాథ్స్ ఒలంపియాడ్‌లో అత్యధిక బంగారు పతకాలు, అత్యుత్తమ ర్యాంకులు**

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** గణితానికి ప్రపంచ వ్యాప్తంగా ఒక ప్రత్యేకమైన గుర్తింపుఉన్నదని, విజయాలలో కీలకంగా వ్యవహరిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు ఇండియాన్ మాథ్స్ ఒలంపియాడ్‌లో అత్యధిక పతకాలు సాధించడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినంధన సభకు ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. జాతీయ స్థాయిలో ప్రశంసనీయమైన ఫలితాలు సాధించినందుకు ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్యఅతిధిగా హాజరై వారు మాట్లాడారు. గణితం ద్వారా రోజువారి కార్యకలాపాలను సునాయసంగా చేపట్టవచ్చుని, పలు సమస్యలను సులభంగా ఎదురుకోవడమే కాకుండా తగిన పరిష్కారాలను త్వరితగతిన తెలుసుకోవచ్చునని అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో ప్రముఖ పోటీ పరీక్షల సంస్థ అయిన ఇండియన్ ట్యాలెంటన ఒలంపియాడ్ వారు నిర్వహించినబడిన ఇండియన్ మ్యాథ్స్ ఒలంపియాడ్‌లో పాఠశాలకు



చెందినటువంటి పీ.శ్లోక 7వ తగరతి, అశ్మిత 9వ తరగతి, వి.శ్రేయాన్‌రెడ్డి 10వ తరగతి బంగారు పతకాలు సాధించారు. కె.హన్సికరావు ఉవ తరగతి, కె.సాయిజశ్వంత్‌రెడ్డి 10వ తరగతి, రజిత పతకాలు సాధించారు. ఎ.హర్ష 8వ తరగతి, కృష్ణ చైతన్య 9వ తరగతి, బి.లిఖిత్‌సాయి 10వ తరగతి కాంస్య పతకాలు సాధించారని హర్షం వ్యక్తం చేస్తూ, విజేతలకు పుష్ప గుచ్చాలను అందజేసి భవిష్యత్‌లో మరిన్ని అద్భుత విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# అవినీతి, కబ్జాలను, డొల్ల అభివృద్ధిని ప్రజలలోకి తీసుకెళ్తాం

**- కేటీఆర్‌ది రాహుల్‌గాంధీని విమర్శించే స్థాయి కాదు**

**- నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి ఫైర్**

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** అభివృద్ధి చాటను జరిగే అవినీతిని ప్రజలలోకి తీసుకెళ్తామని, కూడళ్ల సుందరీకరణలో కోట్ల రూపాయల స్కాం జరుగుతుందని, సర్క్యూట్ గెస్ట్ హౌస్‌కు పదిహేను కోట్లు ఖర్చుయినట్టు చూపిస్తున్నారని, పేదల డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు పూర్తి చేయడానికి నాలుగు కోట్లు ఖర్చు చేయడానికి మంత్రికి మనసు రావడంలేదని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జగిత్యాలలో మంత్రి కెటి రామారావు స్థాయికి మించి మాట్లాడాడని, రాహుల్ గాంధీ గురించి మాట్లాడే స్థాయి ఆయనది కాదని అన్నారు. ఎద్దు ఏవుసమే కాదు ఈ దేశానికి దిక్సూచి కూగా రాహుల్ గాంధీయే అన్నారు. సిరిసిల్లలో కెకె మహేందర్‌రెడ్డి నోటి



కాడి బుక్క గుంజుకొని ఎమ్మెల్యే అయిన కెటిఆర్ రెండు సార్లు ప్రధాన మంత్రి అవకాశం వచ్చినా వదిలి పెట్టిన రాహుల్ గాంధీని విమర్శించడమెంటనీ నరేందర్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సమద్ నవాబ్, శ్రవణ్‌నాయక్, గుండాటి శ్రీనివాస్‌రెడ్డి, దండి రవీందర్, సలిమొద్దిన్, షబానా మహమ్మద్; ముల్కల కవిత, ఊరడి లత, దన్న సింగ్, మామిడి సత్యనారాయణరెడ్డి, చంద్రయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సరళి ఏవిధంగా ఉంటుందో విద్యార్థులకు అవగాహన

**- పాఠశాల చైర్మన్ బి.రమణరావు**

**- అర్వింట్రీ పాఠశాలలో విద్యార్థి పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం**

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు ఎంతో కీలకం, ముఖ్యంగా మన దేశంలోని ఎన్నికలసరళిక ప్రపంచ వ్యాప్తంగా ప్రధానమైన స్థానం ఉంది. ఈ అంశాన్ని సందర్భంగా చేసుకొని స్థానిక వాసుదేవకాలనీలోని ఆర్విన్‌ట్రీ పాఠశాలలో గత వారం ఎన్నికల ద్వారా ఎన్నుకోబడిన పాఠశాల పాలకవర్గము ప్రమాణ స్వీకారోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. పాఠశాల హెడ్‌బాయ్‌గా, హెడ్ గర్ల్‌గా ఎం.శివతేజ, కె.అశ్వితలచే చైర్మన్ రమణరావు ప్రమాణస్వీకారం చేయించారు. పాఠశాల గ్రూపుల ఎలిక్సిర్, కాన్ మోస్, వోవైసీస్ నుండి ఒక్కో గ్రూపుకి ఇద్దరేసి టిమ్ లీడర్లను పరోక్షపద్ధతి ద్వారా ఎన్నుకొని, ప్రతి గ్రూపుకు టీమ్ సుప్రీమ్స్‌ను కూడా ఎన్నుకోని వీరందరిచే పాఠశాలల చైర్మన్ బి.రమణరావు కరస్పాండెంట్ బి.విజయలక్ష్మి ప్రమాణస్వీకారాన్ని చేయించారు. అనంతరం పాఠశాలల చైర్మన్ బి.రమణరావు మాట్లాడుతూ.. ఎన్నికల సరళి ఏవిధంగా ఉంటుందో విద్యార్థులలో అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం ఎన్నికలను నిర్వహిస్తున్నామని తెలిపారు.




ఒక నాయకుడిని ఎన్నుకోవడానికి వారిలో ఏఏ అంశాలను పరిశీలనలోకి తీసుకోవాలో విద్యార్థులను ఎన్నికల ద్వారా తెలుస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల కోఆర్డినేటర్లు రామ్మోహన్‌రావు, సరోజ, దీపిక, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ హయాంలోనే వ్యవసాయం అభివృద్ధి

**- రాహుల్ గాంధీ గురించి మాట్లాడే స్థాయి నీకు లేదు**

**- జిల్లా అధికార ప్రతినిధి కొత్తకొండ శంకర్**



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ గురించి, రాహుల్ గాంధీ గురించి మాట్లాడే అర్హత కేటీఆర్‌కు లేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొత్తకొండ శంకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జగిత్యాలలో మంత్రి కేటీఆర్ ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ.. రాహుల్‌గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. వ్యవసాయంపై కాంగ్రెస్ పార్టీకి అవగాహన లేదనడం కేటీఆర్‌కు మతి భ్రమించిందనడానికి నిదర్శనమన్నారు. రాహుల్ గాంధీ క్లబ్‌లు, పబ్‌లు తిరుగుతారని, ఆయనకు వడ్లు తెలియవు, ఎడుప్లు తెలియవు అంటూ హేళన చేయడం కేటీఆర్ అవివేకానికి, తెలివి తక్కువ తనానికి నిదర్శనం అన్నారు. దేశంలో హరిత విప్లవం, క్షీర విప్లవం తెచ్చి అనేక సాగు నీటి ప్రాజెక్టులను నిర్మించి వ్యవసాయాన్ని పండుగలా మార్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు. ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తూ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ గురించి కానీ, రాహుల్ గాంధీ గురించి కానీ మాట్లాడే స్థాయి, నైతిక అర్హత కేటీఆర్‌కు లేదన్నారు. తెలంగాణ రాకముందుకు కేటీఆర్ ఎక్కడున్నాడో ఒకసారి గుర్తు చేసుకోవాలన్నారు. వందల ఎకరాల భూములు ఏ రకంగా సంపాదించారో ప్రజలకు తెలుపాలన్నారు. ఊకదంపుడు ఉపన్యాసాలు ఆపి, హామీలను నిలబెట్టుకునే ప్రయత్నం చేయాలని డిమాండ్ చేశారు.

# భగవతిలో మెహంది వేడుకలు




**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** స్థానిక భగవతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆషాడమాసం గోరింటాకు ప్రాముఖ్యతను పురస్కరించుకొని గోరింటాకు వేడుకలను ఘనంగా నిర్వేహించారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు గోరింటాకు ప్రాముక్యతను తెలియజేసే విధంగా ప్లకార్డులను ప్రదర్శించారు. బిన్నమైన డిజైన్లతో అలరింపజేఏశారు. వీరిలో ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచిన విద్యార్థుల కోసం వారి వారి డిజైన్లను అనుసరించి నిర్ణయించడం జరిగింది. న్యాయ నిర్ణేతలుగా పాఠశాల కరస్పాండెంట్ బి.విజయలక్ష్మి వ్యవహరించారు. పాఠశాల చైర్మన్ రమణారావు గోరింటాకు ప్రాముక్యతను వివరిస్తూ గోరింటాకు ఒంటికి చలువ దనానిస్తుందని, ఆడపిల్లలో సృజనాత్మకతను వెలికి తీసే విధంగా డిజైన్లు ఆకట్టుకున్నాయని తెలియజేస్తూ గోరింటాకులో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు.

# గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో మొక్కలు నాటిన పోలీస్ కమీషనర్

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా మంగళవారం కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలో పోలీస్ కమీషనర్ ఏల్.సుబ్బరాయుడు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు మాట్లాడుతూ.. రాజ్యసభ సభ్యులు సంతోష్‌కుమార్ చేపట్టిన ఈ కార్యక్రమం సమాజానికి మలే చేకూర్చుతుందని అన్నారు. కాలుష్య రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని అన్నారు. మానవ సమాజానికి ఆధారమైన మొక్కల పెంపకంపై అన్ని వర్గాల ప్రజలకు చెందిన ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ప్రతి ఒక్క పౌరునిపై ఉందని చెప్పారు. మొక్కలను నాటడంతో పాటు వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యతను ప్రతి పౌరుడు గుర్తుంచుకోవాలని చెప్పారు మొక్కల సంరక్షణ బాధ్యతను అన్ని వర్గాలను చెందిన ప్రజలు స్వీకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిపి (శాంతిభద్రతలు) ఎస్.శ్రీనివాస్, అడిషనల్ డిసిపి(సీఏఆర్) ఎంభీం రావు, ఎసిపి సి.ప్రతాప్, ఆర్ఐలు సురేష్, మురళి, గ్రీన్ ఇండియా చాలెంజ్ కోఆర్డినేటర్ సతీష్‌ల తోపాటుగా పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.



# భూకబ్జాలకు పాల్పడిన నాయకులపై లోకాయుక్తలో ఫిర్యాదు

**- కబ్జాకు గురైన భూమిని స్వాధీనం చేసుకుని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**- జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి, పట్టణ అధ్యక్షులు టంగుటూరి రాజ్ కుమార్**

జమ్మికుంట, ప్రభాత వార్త:



హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట పట్టణంలో గల సర్వే నెంబర్ 629, 887 లలో హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అనుచరులు జీవో నెంబర్ 59, 58 ని అడ్డం పెట్టుకుని దాదాపు 5 ఎకరాల భూమిని కబ్జా చేశారని కబ్జా చేసిన భూమిని ప్రభుత్వ అధికారులు స్వాధీనం చేసుకుని కబ్జా చేసిన వారిని కఠిన చర్యలు తీసుకోవాలని జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి, పట్టణ అధ్యక్షులు టంగుటూరి రాజ్ కుమార్ లోకాయుక్తలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఇట్టి భూమిలో ఎలాంటి ఇండ్ల నిర్మాణం చేయకున్నా నాయకుల పైరవీతో మున్సిపల్ అధికారులు ఇంటి నెంబర్లను అలాట్ చేశారని ఆరోపించారు. 2014 సంవత్సరంలో జీవో నెంబర్ 59, 58 న కేవలం 125 గజాల లోపు ఉన్న పేదవారికి వాటిని క్రమబద్ధీకరణ చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు ఇస్తే దీన్ని బేఖాతర్ చేసి రెవెన్యూ అధికారుల మీద ఒత్తిడి తెచ్చి డబ్బుల ఆశచూపి దాదాపు 500, 1000, 1500 గజాల స్థలాన్ని కూడా ఎమ్మెల్యే అనుచరులు స్వాధీనం చేసుకున్నారని అన్నారు. 2004 నుండి 2023 వరకు ఈ ప్రాంతానికి ఎమ్మెల్యే గా 2014 నుండి 2021 వరకు మంత్రిగా పనిచేసిన ఈటల రాజేందర్ ప్రభుత్వ భూములు కేటాయించాలి అంటే ఎమ్మెల్యే పై అసైండ్ కమిటి చైర్మన్‌గా ఉంటారని ఇలా కమిటి చైర్మన్ గా ఉన్న ఈటల రాజేందర్ అతని అనుచరులకు జీవో నెంబర్ 59, 58 ను అడ్డుపెట్టుకుని వేల గజాల భూమిని కోట్ల విలువైన భూమిని అంటగట్టారని ఆరోపించారు. పాత రెవెన్యూ అధికారుల సంతకాలతో ఇంతకు ముందు పనిచేసిన వారి పరిచయాలతో సర్వే నెంబర్ 629, 887 లలో పేద వారికి చెందాల్సిన భూములను ఎమ్మెల్యే అనుచరులు కబ్జా చేశారని తెలిపారు. ఎమ్మార్వోలు, ఆర్‌డివోలు, మున్సిపాల్ అధికారులు అవినీతి సొమ్ముకు అలవాటు పడి వీరికి సహకరిస్తున్నారని, 2014 నుండి ఇప్పటి వరకు ఎన్ని వేల గజాల భూమి పేదలకు చెందాల్సినది అక్రమణకు గురి అయిందని, పేద ప్రజలకు న్యాయం జరగాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు పేదల కోసం ఒక్క వైకుంఠ ధామం కూడా సరిగా లేదని దాదాపు 20 ఏళ్ళ నుండి ఎమ్మెల్యే గా, మంత్రిగా పనిచేశారు కానీ మీ అనుచరులకు మాత్రం వేల గజాల భూమిని ఇప్పించారని పేర్కొన్నారు. జీవో నెంబర్ 58, 59 ను అడ్డం పెట్టుకుని సర్వే నెంబర్ 629లో దాదాపు 6000 గజాల స్థలంలో ఎలాంటి ఇండ్ల నిర్మాణం లేకుండానే ఇంటి నెంబర్ పొంది దాదాపు 3 కోట్లు రూపాయలు విలువైన పేద వాళ్ళకు చెందాల్సిన భూమిని స్వాధీనం చేసుకోవాలని చూస్తున్నారని అన్నారు. పేదలకు చెందాల్సిన భూమిని ఎమ్మెల్యే అనుచరులు స్వాధీనం చేసుకోకుండా మేము లోకాయుక్తలో కేసు వేశామని ఇకనైనా ఎమ్మెల్యే కల్పించుకుని పేదలకు చెందాల్సిన భూమిని వారి అనుచరుల దగ్గర నుండి జీవో 59, 58 అడ్డుపెట్టుకుని అక్రమణ చేసిన భూములను రద్దు చేయించి పేదలకు ఇప్పించాలని వారు డిమాండ్ చేశారు.

# కేసీఆర్ దిష్టిబొమ్మను ఉరి తీసి దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులు

**- హద్దులు మీరి ప్రవర్తిస్తే ఊరుకోం.... ఖబర్ధార్ కౌశిక్ రెడ్డి**

**- కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ పత్తి కృష్ణారెడ్డి**

జమ్మికుంట, ప్రభాత వార్త:

టిఆర్ఎస్ నాయకులు మర్యాదగా ఉంటే మేము మర్యాదగా ఉంటామని లేక మీరు హద్దులు మీరి ప్రవర్తిస్తే ఊరుకోం... ఖబర్ధార్ కౌశిక్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ పత్తి కృష్ణారెడ్డి హెచ్చరించారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ పత్తి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు సిఎం కేసీఆర్ దిష్టిబొమ్మకు ఉరి తీసి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ పత్తి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.... టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అమెరికాలోని తానా సభల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం సరిగ్గా కనీసం మూడు గంటలకు కూడా నాణ్యమైన విద్యుత్ అందించడం లేదని పేరుకు మాత్రం 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని గొప్పగా ప్రచారం చేసుకుంటున్నారని రైతులకు కనీసం మూడు నుండి ఎనిమిది గంటలు నాణ్యమైన విద్యుత్ అందిస్తే సరిపోతుందని అన్న మాటలను వక్రీకరించి రేవంత్ రెడ్డిని బదనాం చేసి మండలాల్లో గ్రామాల్లో రేవంత్ రెడ్డి శవయాత్రలు చేసి దిష్టిబొమ్మలు దగ్ధం చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష పాత్ర పోషిస్తుందని ఇంకోసారి ఇలాంటి పనులు చేస్తే తాటతీస్తామని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మపై పడి ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి ఏడుస్తున్నాడని దింపుడు కళ్ళెం దగ్గర చేసినట్లు దిష్టిబొమ్మ చెవిలో చెప్పుండని రేవంత్ రెడ్డికి నీకు ఏమైనా సంబంధం ఉందా అని ఘాటుగా విమర్శించారు. మర్యాదగా ప్రవర్తిస్తే మర్యాదగా ఉంటామని హద్దులు మీరి ప్రవర్తిస్తే ఖబడ్దార్ కౌశిక్ రెడ్డి అని తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సాయిని రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గూడెపు సారంగపాణి, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు పుల్లూరి సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు ఎండి సలీం, ముద్దమల్ల రవి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఒంటి కాలిపై నిలబడి నిరసన తెలిపిన పంచాయతీ కార్మికులు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



పంచాయతీ కార్మికులపై ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి వహిస్తుందని దానికి నిరసనగా పంచాయతీ కార్మికులు ఒంటి కాలిపై నిలబడి నిరసన తెలిపారు. తెలంగాణ రాష్ట్రగ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికుల సంఘాల జేఏసి ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మె మంగళవారానికి 13వ రోజుకు చేరుకుంది. గ్రామపంచాయతీ కార్మికులకు పిఆర్‌సి ప్రకారం 19500 వేతనం చెల్లించాలని, ప్రమాద భీమా సౌకర్యం 10 లక్షలు భీమా కల్పిస్తూ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని భారీ వర్షాన్ని కూడా లెక్కచేయకుండా మంగళవారం సమ్మె కొనసాగించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎండిగ రవీందర్ రావు, అసాల సారయ్య, ముత్యాల పరశురాములు, సతీష్, తిరుపతి, భద్రయ్య, సారయ్య, రాజన్న, 52 మంది గ్రామపంచాయతీ కార్మికులు .పాల్గొన్నారు.

## తాను.... మరణించిన.... కళ్ళు పదిలం

ఓదెల, ప్రభాత వార్త:



సోమవారం రాత్రి ఓదెల నివాసి గొర్ల రాజయ్య మరణించగా సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో వాసన్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ కిరణ్ సహకారంతో నేత్రాలు సేకరించి హైదరాబాద్ వాసన్ ఐ బ్యాంక్ కు పంపించారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన నేత్ర దాత భార్య రాజక్క, కుమారులు గొర్ల నాగరాజు, మహేందర్, కుటుంబ సభ్యులకు డాక్టర్ వెంకటేశ్వర్లు, సారంగం, కె. వెంకటేశ్వర్లు, సహకరించిన డాక్టర్ వేణు, ఓదెల మండల అధ్యక్షులు ధన్యవాదములు తెలిపారు. సమాజహితాన్ని కోరి నేత్రదానం చేసిన దాత కుటుంబానికి సదాశయ ఫౌండేషన్ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగ మూర్తి, కె.యస్ వాసు, పృథ్వీరాజ్, రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి విజయ లక్ష్మి, కళావతి, కోశాధికారి మనీషా ఆగర్వాల్, లయన్ త్రివేది అభినందనలు ధన్యవాదములు తెలిపారు.

హుజూరాబాద్ వార్త

## ఎస్‌సి కమ్యూనిటి భవనానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం ఓబులాపూర్ గ్రామంలో నిధులు సరిపడక అర్ధాంతరంగా పనులు నిలిచిపోయిన ఎస్‌సి కమ్యూనిటి భవనాల నిర్మాణ పనులకు అదనపు నిధులు మంజూరు కావాలని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ ని సంఘ నాయకులు, స్థానిక సర్పంచ్ పొన్నం సరోజ మల్లేశం కలిసి ఎమ్మెల్యేలను కోరగానే, స్పందించిన ఎమ్మెల్యే రూ. 4 లక్షల నిధులను మంజూరు చేశారు. ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్యే రవిశంకర్ సదరు ప్రొసిడ్ ప్రతిని సర్పంచ్ సరోజ మల్లేశం కు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్, మల్యాల సినిమా రామలింగారెడ్డి, బలవంతపూర్ సర్పంచ్ రమేష్, నాయకులు మల్లారెడ్డి, నారాయణ పాల్గొన్నారు.

## రాజస్థానీ అను బేకరీ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ సమీపంలో మంగళవారం రాజస్థానీ అను గోల్డెన్ బేకరిని మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ... స్వచ్ఛమైన నాణ్యత ప్రమాణాలను పాటించి పదార్ధలను తయారు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ నరేష్, జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, ప్రముఖ వ్యాపారవేత్త బచ్చు భాస్కర్, బేకరీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రవి శంకర్ కు మొర పెట్టుకున్న పంచాయతీ కార్మికులు

మల్యాల, ప్రభాత వార్త:



రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా మంగళవారం మల్యాల మండల పంచాయతీ కార్మికులు చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ ను కలిసి మొరపెట్టుకున్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే బూరుగుపల్లి నివాసం కు తరలి వెళ్ళిన కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ లను పరిష్కారం చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి కార్మికుల సమస్యల పరిష్కారంకు సిఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్ళి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కోరెపు మల్లేశం తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం ప్రాధాన్యంగా విధులు నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



ప్రజా సమస్యల పరిష్కారం ప్రాధాన్యంగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా అధికారులతో నూతన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిచయ సమావేశం నిర్వహించారు. జిల్లా అధికారులను పరిచయం చేసుకున్న కలెక్టర్ జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెద్దపల్లి జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కట్టుదిట్టంగా అమలవుతున్నాయని, అన్ని ప్రభుత్వ కార్యక్రమాల అమలులో ముందంజలో ఉందని, ఇదే స్ఫూర్తి భవిష్యత్‌లో కొనసాగించాలని కలెక్టర్ తెలిపారు. స్వచ్ఛత అంశంలో పెద్దపల్లి జిల్లా ఆదర్శంగా నిలిచిందని, కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ప్రకటించే స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ అవార్డులలో మన రాష్ట్రం నుంచి సిద్దిపేట, సిరిసిల్లతోపాటు పెద్దపల్లి జిల్లా సైతం గట్టి పోటీ ఇస్తుందని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రాధాన్యత కల్పించాలని, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రజలను అనవసరంగా తిప్పించుకునే అలవాటు వదిలేయాలని, నిబంధనలకు లోబడి వీలైనంత త్వరగా ప్రజల సమస్యలను పరిష్కారం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలు, అభివృద్ధి పనులలో వచ్చే ఆటంకాలు, సమస్య పరిష్కారానికి కలెక్టర్‌గా ప్రతి రోజూ అధికారులకు అందుబాటులో ఉండటం జరుగుతుందని, ఏదైనా ఇబ్బంది ఏర్పడితే అధికారులు తన దృష్టికి తీసుకు రావాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను గాలికి వదిలి స్వార్థ రాజకీయాలు చేస్తున్నారు

**- అసమ్మతి నాయకులు**

పాలకుర్తి, ప్రభాతవార్త.



రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రజా సమస్యలను గాలికి వదిలి తన స్వార్థ రాజకీయాలను చేస్తున్నాడని బిఆర్ఎస్ అసమ్మతి నాయకులు అన్నారు. మండలంలోని కేశోరాం సిమెంట్ కర్మాగారం కార్మికులను యూనియన్ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అసమ్మతి జెండా ఎగురవేసిన బయ్యపు మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో అసమ్మతి బృందం కలిశారు. మంగళవారం ఉదయం కార్మికులను కలిసి కోరుకంటి చందర్ వ్యవహార శైలిపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కోరుకంటి చందర్ తమను ఉద్దేశ్యపూర్వకంగా పక్కకు పెట్టాడని, పలు దఫాలుగా ఆయనతో కలిసి పోయేందుకు ప్రయత్నాలు చేసినప్పటికీ తమను ఉద్దేశ్యపూర్వకంగా దూరంగా పెట్టారని ఆరోపించారు. ఆయనకు డబ్బు సంపాదనే తప్పా కార్మిక సమస్యలు పట్టవని మనోహర్ రెడ్డి ఆరోపించారు. ఉద్యోగ విరమణకు సంబంధించి చందర్ తన సొంత నిర్ణయాన్ని కేశోరాం కార్మికులకు సంబంధించి ప్రకటించాడని బయ్యపు మనోహర్ రెడ్డి ఆరోపించారు. ఇతర అసమ్మతి నాయకులు పాతపల్లి ఎల్లయ్య మాట్లాడుతూ కోరుకంటి చందర్ సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలనే కాకుండా ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని అన్నారు. టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి మాట్లాడుతూ కార్మికుల సమస్యలను, బస్తీలో ప్రజా సమస్యలను ఏవి కూడా కోరుకంటి చందర్ పరిష్కరించలేదని, ఆయన వల్ల ఎలాంటి మేలు జరగదని ఆయన దుయ్యబట్టారు. మాజీ మేయర్ కొంకటి లక్ష్మినారాయణకూడా కోరుకంటి చందర్ వ్యవహార శైలిపై పలు ఆరోపణలు గుప్పించారు. జడ్పిటిసి కందుల సంధ్యారాణికూడా కోరుకంటి చందర్ వల్ల పార్టీకి నష్టమే తప్పా ఉపయోగం లేదని, ఇలాంటి వ్యక్తిని మళ్లీ గెలిపించవద్దని కార్మికులకు సూచించారు. కార్యక్రమంలో కేశోరాం గుర్తింపు కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి దాడి మహేష్‌తోపాటు కార్పొరేటర్ పాతపల్లి లక్ష్మితోపాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పదవీకి సరితూగే వ్యక్తులా మీరు...

**- అసమ్మతి నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేసిన మండల బిఆర్ఎస్ నేతలు**

పాలకుర్తి, ప్రభాతవార్త.

తెలంగాణ ఉద్యమం మొదలైనప్పటి నుంచి రాష్ట్రం కోసం ఆందోళన బాట పట్టి జైలు పాలైన కోరుకంటి చందర్ ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత నిస్వార్థంగా నియోజక వర్గ అభివృద్ధి కోసం పాటు పడుతున్నాడని, అలాంటి మచ్చ లేని నాయకునిపై బురద జల్లి.. తమ ఉనికిని చాటుకునేందుకు కొంత మంది బిఆర్ఎస్ నాయకులు అసమ్మతి పేరుతో బయలుదేరారని బిఆర్ఎస్ మండల నాయకులు, బిఆర్ఎస్ రామగుండం కార్పొరేషన్ నాయకులు అన్నారు. బసంతనగర్ ప్రెస్‌భవన్‌లో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నియోజక వర్గం అధికార ప్రతినిధి పర్లపల్లి రవి మాట్లాడుతూ చందర్‌పై ఆరోపణలు చేస్తున్న సదరు వ్యక్తులు ఎమ్మెల్యే పదవీకి సరితూగే వ్యక్తులా అని ఎగతాళి చేశారు. జైలుకు వెళ్లి అనేక కేసుల పాలైన కోరుకంటి చందర్ నియోజక వర్గం అభివృద్ధి కోసం ఎంతో పాటు పడుతున్నాడని ఆయన అన్నారు. అలాంటి వ్యక్తిపై నిందారోపణలు చేస్తున్నటువంటి కేశోరాం గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి తన స్థాయిని మరిచి మాట్లాడుతున్నాడని పర్లపల్లి రవి ఆరోపించారు. నియోజక వర్గంలో ఓటు హక్కు లేని బయ్యపు మనోహర్ రెడ్డి చందర్‌పై నిరాధారమైన ఆరోపణలు చేయడం ఆయనకే చెల్లుతుందని అన్నారు. మంథని నియోజకవర్గంలోని రాణాపూర్‌కు చెందిన బయ్యపు మనోహర్ రెడ్డి పెద్దపల్లిలో నివాసముంటూ తనకు రామగుండం ఎమ్మెల్యే టికెట్ కావాలని అడగటం అర్థం ఉందా అని ఆయన ప్రశ్నించారు. ఒక కార్మిక సంఘానికి నాయకత్వం వహిస్తూ యాజమాన్యంతో లాభం చేకూరేలా కాంట్రాక్టులు పొందిన నాయకుడని ఆయన అన్నారు. మైన్స్‌లో, పవర్ ప్లాంట్‌లో తన కాంట్రాక్టులు ఉన్నాయని, తన బినామీల ద్వారా పుస్తకాలు, యూనిఫారంలు అమ్మిస్తున్నాడని అన్నారు. మనోహర్ రెడ్డి సమావేశంలోప్రసంగించిన ముల్యాల కొమురయ్య మాట్లాడుతూ బయ్యపు మనోహర్ రెడ్డి కార్మికులకు చేసిన మేలు ఏమీ లేదని, తాను జనరల్‌సెక్రటరీ అతనితో కొద్ది రోజులు పని చేసిన అనుభవం ఉందని, ఆయన దొర తనం చూపిస్తున్నాడని అన్నారు. ఇదే సమావేశంలో ప్రసంగించిన మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఇంజపురి నవీన్ మాట్లాడుతూ బయ్యపు మనోహర్ రెడ్డి కార్మికులకు చేసిన మేలు కన్నా కీడే ఎక్కువ ఉందని అన్నారు. యాష్ పాండ్




కాంట్రాక్టు చేస్తున్నాడని, కేశోరాం మైన్స్ నుంచి కొన్ని వందల ట్రిప్పుల సున్నపు రాయిని ఎన్టీపీసీ యాష్ పాండ్‌కు, కరకట్ట నిర్మాణంకు పంపించిది నిజం కాదా అని అన్నారు. మారేడుపల్లి నుంచి డస్ట్ అమ్ముకుందని నిజం కాదా అని ఇంజపురి నవీన్ ప్రశ్నించారు. ఇప్పటికైనా మనోహర్ రెడ్డి తన స్థాయిలో మాట్లాడాలని, చందర్‌పై ఆరోపణలు చేస్తే సహించమని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మెతుకు దేవరాజ్, బొడ్డు రవి, చిలుకలపల్లి శ్రీనివాస్, దూది తిరుపతి, శంకర్ గౌడ్, పాలకుర్తి వైస్ ఎంపిపి ఎర్రం స్వామి, మదన్ మోహన్ రావు, కో ఆప్షన్ మెంబర్ ఎండి.సర్వర్, గద్వాలా నగేష్,, తీగల కొంరెల్లి తదితర నాయకులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారుల సదస్సు రద్దు

ముత్తారం, ప్రభాతవార్త.

భారీ వర్షాకాల కారణంగా బుధవారం జరగాల్సిన విద్యుత్ వినియోగదారుల సదస్సును రద్దయ్యింది. విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను వ్రాత పూర్వకంగా తెలుసుకొని వాటి పరిష్కారం కోసం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, అయితే కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఈ కార్యక్రమాన్ని ప్రస్తుతానికి రద్దు చేసినట్లు సిజిఆర్ఎఫ్ 1 చైర్మన్ వేణుగోపాల చారి తెలిపారు.




# ముత్తారం వ్యవసాయ సహకార సంఘంలో అందుబాటులో యూరియా, డిఏపి

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో యూరియా, డిఏపి, 20-20-0-13 అందుబాటులో ఉందని పిఏసిఎస్ చైర్మన్, కెడిసిసి బ్యాంక్ జిల్లా డైరెక్టర్ గుజ్జుల రాజిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. యూరియా ధర 267 రూపాయలని, డిఏపి 1350 రూపాయలని, 20-20-0-013 1100 రూపాయలని తెలిపారు. కావాల్సిన రైతులు ఆధార్ కార్డు జిరాక్స్‌తో సంఘం కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

# వర్షానికి కూలిన ఇంటి గోడ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం సీతంపేట గ్రామానికి చెందిన గంగుల లింగయ్య అనే వ్యక్తికి చెందిన ఇంటి గోడ మంగళవారం కూలిపోయింది. గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో లింగయ్య ఇళ్లు పూర్తిగా తడిసి ముద్దయ్యింది. గోడలు పూర్తిగా నానిపోవడంతో ఒక్కసారిగా ఇంటి ఒకవైపు గోడ కూలిపోయింది. దీంతో తనకు 60వేల రూపాయల వరకు నష్టంమ జరిగినట్లుగా లింగయ్య తెలిపాడు. ప్రభుత్వ అధికారులు పరిశీలించి, ప్రభుత్వం నుంచి సమాయం అందించాలని కోరాడు.

# గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించండి

ముత్తారం, ప్రభాతవార్త.

సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం 14వ రోజుకు చేరుకుంది. నిరవధిక సమ్మెలో భాగంగా జెఏసి నిర్ణయం సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని మంథని ఎమ్మెల్యే కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్మికులు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కాసిపేట అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల మల్లికార్జున్ మండల నాయకులు లక్కపాక ప్రభాకర్, మిట్ట శ్రీనివాస్, ఎనగందుల వెంకటేష్, తుంగాని శంకర్, రజనీకాంత్ ముత్తారం మండలానికి చెందిన గ్రామ పంచాయతీ కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ముప్పై పడకల భవన నిర్మాణానికి ముప్పుతప్పదు

ముస్తాబాద్, ప్రభాతవార్త.



మండలంలోని పోతుగల్ పిహెచ్‌సి పరిధిలో చేపట్టిన ముప్పై పడకల నూతన భవన నిర్మాణ పనులు నాసిరకంగా, నాణ్యతా లోపంతో జరుగుతున్నాయని ఆరోపిస్తూ మండల బిజెపి నాయకులు అట్టి నిర్మాణం వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో నిర్మిస్తున్న ఈ భవనానికి భవిష్యత్‌లో ముప్పు తప్పదని పిల్లర్ల స్థాయిలోనే సరైన నిర్మాణం జరగకపోతే భవనం భవిష్యత్ ప్రశ్నార్థకమేనని అన్నారు. ఏఈ దృష్టికి ఈ విషయం తీసుకుపోగా నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని, ఆసుపత్రి కమిటీ అండదండలతోనే కాంట్రాక్టర్, అధికారులు, నాణ్యతకు తిలోదకాలిచ్చారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కోల కృష్ణ, పట్టణ అధ్యక్షుడు మింగాని మహేందర్, బిజెవైఎం మండల అధ్యక్షుడు కుడుకల జనార్ధన్, జిల్లా నాయకులు మీస శంకర్, బండి శ్రీకాంత్, తిరుపతి తదితరులున్నారు.

# ఉచిత విద్యుత్ ఇవ్వడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం

**- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

**రామడుగు ప్రభాతవార్త:**



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పి తొమ్మిది గంటల ఉచిత విద్యుత్‌ను ఇవ్వడంలో విఫలమయ్యారని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ విమర్శించారు. మంగళవారం గోపాల్‌రావుపేట గ్రామంలోని రైతు వేదికలో రైతులు టిఆర్ఎస్‌పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ కారు చికట్లోకి మళ్లీ పోదామా మూడెకరాలకు 3 గంటల కరెంటు సరిపోతుంది. అన్న కాంగ్రెస్ కు సపోర్టు చేద్దామా... 3 పంటలకు సరిపడా ఉచిత విద్యుత్.... పెట్టుబడులు ఇస్తున్నా కేసిఆర్ కావాలా వద్ద.... రైతులు ఆలోచించుకోవాలి అంటూ మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందే మరోసారి తన రైతు వ్యతిరేక విధనాలను బయటపెట్టి దుర్మార్గపు రాజకీయాలు చేస్తుందని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగాన్ని అన్ని విదాల నాశనం చేసింది కాంగ్రెస్ పార్టేనని ఉచిత విద్యుత్ హామీతో అధికారంలోకి వచ్చిన తర్వాత హామీని విస్మరించిందని ఆరోపించారు. వైఎస్ఆర్ హయంలో 9 గంటల విద్యుత్ ఇవ్వట్లేదని రైతులు ధర్నాలు రాస్తారోకోలు చేశారని రైతులు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తే కాంగ్రెస్ పార్టీకి ఏడుపు ఎందుకని ప్రశ్నించారు. ఇప్పటికే ధరణి ఎత్తివేస్తామన్న పిసిసి అద్యక్షులు రేవంత్ రెడ్డి ప్రకటనతో రైతులు అయోమయానికి గురవుతున్నారన్నారు. రేవంత్ రెడ్డి బేషరతుగా రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అద్యక్షులు గంటల జితేందర్ రెడ్డి, మాజీ ఎంపిపి మార్కొండ కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ చాద ప్రభాకర్ రెడ్డి, నాయకులు కలిగేటి లక్ష్మణ్, కర్ర శ్యాంసుందర్ రెడ్డి, చాద చంద్రశేఖర్ రెడ్డి, ఎడవెల్లి పాపిరెడ్డి, తడగొండ నర్సింగ్‌బాబు, మండల ప్రజా ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు ప్రోసిడింగ్ అందజేసిన ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

**చొప్పదండి ప్రభాతవార్త:**



చొప్పదండి మున్సిపాలిటి పరిధిలోని ఆరవ వార్డు అభివృద్ధి పనులకు ఎస్‌డిఎఫ్ ( ప్రోసిడింగ్ కాపీని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అందజేశారు. ఈ మేరకు ఆరవ వార్డు పరిధిలో అభివృద్ధి పనులలో భాగంగా గాందీనగర్, యూత్‌బిల్డింగ్, బ్రాహ్మణకుంట, ఎస్సీ స్మశానవాటిక, సిసి రోడ్డు, డ్రైనేజి తదితర పనులకు 12 లక్షల ఎస్‌డిఎఫ్ నిధుల ప్రోసిడింగ్ కాపీని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ జిల్లా మున్సిపల్ కౌన్సిల్ ఫోరం చైర్మెన్, 6వ వార్డు కౌన్సిలర్ వడ్లూరి గంగరాజు, వార్డు నాయకులకు అందజేశారు. అడుగగానే నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు 6వ వార్డు ప్రజల తరుపున వార్డు కౌన్సిలర్ వడ్లూరి గంగరాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, అన్నాడి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి వడ్లూరి శోభన్‌బాబు, వార్డు అద్యక్షులు వడ్లూరి వెంకటస్వామి, పట్టణ ఉపాధ్యాక్షులు వడ్లూరి శ్రీనివాస్, కోదాటి రాజయ్య, దండెక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**గంగాధర ప్రభాతవార్త:**

రైతు సంక్షేమం తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని గంగాధర జడ్పీటీసీ పుల్కం అనురాద నర్సయ్య అన్నారు. రాష్ట్ర ప్రణాళిక ఉపాధ్యాక్షులు బోయినిపల్లి వినోద్‌కుమార్ రైస్‌మిల్లు నిర్మాణం కోసం నిధులు కేటాయిస్తామని హామీ ఇవ్వడంతో కొండయ్యపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో రైస్‌మిల్లు నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. రైతుల కోసం ముఖ్యమంత్రి అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు. సింగిల్ విండో ఆద్వర్యంలో రైతుల సౌకర్యం కోసం సౌకర్యాల కల్పన కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ర్యాలపల్లి గ్రామానికి చెందిన పిట్టల రాములు మృతి చెందగా బాదిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతికి గల కారణాలు తెల్సుకుని ప్రగాఢ



సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి అట్ల రాజిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ అముదాల రమణారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చెరువులను నింపాలని గుమ్లాపూర్ లో నిరసన

**చొప్పదండి ప్రభాతవార్త:**



మండల పరిదిలోని గుమ్లాపూర్ గ్రామంలోని చెరువులను నింపాలని జలసాదన కమిటి ఆద్వర్యంలో మంగళవారం గుమ్లాపూర్ బస్టాండ్ వద్ద గ్రామానికి చెందిన 200 మంది రైతులు ఆందోళన నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం రాష్ట్ర ప్రభుత్వంగుమ్లాపూర్ గ్రామంలోని చెరువులను గాయత్రి పంప్‌హౌస్ ద్వారా, వరద కాలువ ద్వారా నిటిని నింపుతామని 2.75 కోట్లుమంజూరు అయ్యాయని శిలాఫలకం వేశారనికాని పనుల్లో ఎలాంటి పురోగతి లేదని అందోళన చెందారు. గుమ్లాపూర్ గ్రామం గాయత్రి పంప్‌హౌస్‌కు కిలోమీటర్ దూరంలో ఉన్నప్పటికి చెరువులను నింపలేని పరిస్థితి ఏర్పడిందని స్థానిక ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. చెరువులను నింపని యెడల ఆందోళనకు కార్యచరణ ప్రాణళిక రూపోంది స్తామని గ్రామస్తులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బత్తుల లక్ష్మినారాయణ, పలువురు గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

## రామగుండం బి థర్మల్ పవర్ ప్లాంట్ విస్తరించాలి

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

62.5 మెగవాట్ల రామగుండం బి థర్మల్ పవర్ ప్లాంట్‌ను 350 మెగవాట్ల, లేక 800 మెగవాట్ల సూపర్ క్రిటికల్ పవర్ ప్లాంట్‌గా విస్తరణ చేయాలని రామగుండం కార్పొరేషన్ 20వ డివిజన్ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు ఆయన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామగుండం బి థర్మల్ పవర్ ప్లాంట్‌ను విస్తరణ చేయాలనేదే ఇక్కడి ప్రజల ఆకాంక్షని, గతంలో అప్పటి ఆంధ్ర పాలకులు నిర్లక్ష్యంకు నిరసనగా బి థర్మల్ విస్తరణ చేయాలనే డిమాండ్ అన్ని రాజకీయ పార్టీలతో కలిసి అఖిల పక్ష పోరాట సమితిగా ఏర్పడి దశల వారీగా వివిధ రూపాలలో పోరాటం చేయడం జరిగిందని, చివరికి ఆంధ్ర పాలకులు ప్లాంట్ విస్తరణకు హామీ ఇచ్చిన అమలు చేయడంలో మళ్లీ నిర్లక్ష్యం చేయడం జరిగిందని అన్నారు. ఇక బి థర్మల్ విస్తరణ జరుగదని ప్రజలు భావించడం జరుగుతున్న తరుణంలో శాసన సభ్యుడు కోరుకంటి చందర్ ప్రత్యేక చొరవ చూపి బి థర్మల్ 5 సంవత్సరాల ఎక్స్‌టెన్షన్‌ను చేయించడం జరిగిందని, మరోసారి బి థర్మల్ మూసివేస్తారని ప్రచారం జరుగుతున్న తరుణంలో ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ చూపి, ఆధునిక సాంకేతికతతో కూడిన 350 మెగవాట్ల లేదా 800 మెగవాట్ల విస్తరణ చేయాలని, ఇందుకు కృషి చేయాలని కోరారు. ప్లాంట్ విస్తరణకు మద్దతుగా కార్పొరేటర్లు దాతు శ్రీనివాస్, అమ్రిన్ ఫాతిమా సలీం బేగ్, ఎన్‌వి.రమణా రెడ్డి, పెంట రాజేష్, మేకల సదానందంతోపాటు నాయకులు కాంపల్లి సతీష్ పాల్గొన్నారు.

చొప్పదండి వార్త



# గ్రీన్ చాలెంజ్‌ను స్వీకరించిన చీకట్ల రాజశేఖర్

**చొప్పదండి ప్రభాతవార్త:**

రాజ్య సభ సభ్యులు సంతోష్ కుమార్ గ్రీన్ చాలెంజ్‌ను చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ పిలుపు మేరకు మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ చీకట్ల రాజశేఖర్ స్వీకరించారు. ఈ మేరకు ఆయన జన్మదినం సందర్భంగా మొక్కలు నాటి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ వారి జన్మదినం సందర్భంగా గ్రీన్ చాలెంజ్‌ను స్వీకరించి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిల్ ఫోరం కన్వీనర్ మాడూరి శ్రీనివాస్, పెద్దపల్లి సర్పంచ్ మారం జలేందర్ రెడ్డి, బిఆర్ఎస్ యువజన నియోజక వర్గ ఇంచార్జీ బందారపు అజయ్‌కుమార్, నాయకులు గాండ్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ ఫోన్ పోగుట్టుకుంటే పోలీస్‌స్టేషన్ లో పిర్యాదు చేయొచ్చు

**గంగాధర ప్రభాతవార్త:**



అనుకోకుండా మొబైల్ పోన్ పోగొట్టుకున్నట్లయితే ఆచూకి తెల్సుకోవడం కోసం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చని గంగాధర ఎస్సై అబిలాష్ అన్నారు. రారిగె గోపాల్, తండ్రి నర్సయ్య గంగాధర గ్రామస్తుడు తన ఇరవై వేల విలువ గల వన్‌ప్లస్ 5జి పోన్‌ను పోగోట్టుకుని గంగాధర పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సిఇఐఆర్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసి దొరికిన వ్యక్తి నుండి ఫోన్‌ను స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. అట్టి మొబైల్ ఫోన్ ఫిర్యాదుదారుకు అప్పగించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా ఫోన్ పొగొట్టుకున్నట్లయితే వెంటనే సిఇఐఆర్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు.

# విద్యార్థులకు ఎన్నికలపై అవగాహాన

**గంగాధర ప్రభాతవార్త:**



గంగాధర మండలంలోని మదురనగర్‌లోని సాయి విన్నర్స్ ఎడ్జ్ పాఠశాలలో మంగళవారం ఎన్నికలు నిర్వ హించి పాఠశాల విద్యార్థులకు అవగాహాన కల్పించారు. పాఠ శాల హెడ్‌బాయ్, హెడ్‌గర్ల్ ప్రత్యేక్ష ఎన్నికల ద్వారా ఎన్నుకున్నారు. ఈ ఓటింగ్‌లో మూడవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులు పాల్గొని ఓటు వేశారు. అత్యధిక ఓట్లు సాదించి హెడ్‌బాయ్ గా వై. రంజిత్, హెడ్ గర్ల్‌గా జి. అనన్యగా ప్రకటించారు. పాఠశాల చైర్మెన్ మల్లయ్య మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించామని అన్నారు. ఇట్టి విజేతలను ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, అద్యాపక బృందం అభినందించారు.

# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయండి

**ఎలిగేడు,ప్రభాతవార్త :**

ఈ నెల 20న నిర్వహించే జాతీయ నట్టల నివారణ దినోత్సవాన్ని ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని ఎలిగేడు ఎంపిపి తానుపర్తి స్రవంతి మోహన్‌రావు అన్నారు. మంగళవారం ఎంపిడివో కార్యాలయంలో నులి పురుగుల నివారణ దినోత్సవంపై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజా ఆరోగ్యం కోసం అత్యధిక నిధులు కేటాయించి గ్రామాల్లో పల్లె దావకానాల ద్వారా మెరుగైన వైద్యాన్ని అందిస్తుందన్నారు. వర్షాకాలం ప్రారంభం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు పరిసరాల పరిశుభ్రత దోమల నివారణపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ అనిల్‌రెడ్డి, సిహెచ్‌ఓ విజేందర్, ఏఎన్‌ఎంలు, ఆశాలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# మంత్రి కేటీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

**- కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన**

**- సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఫ్లెక్సీ దహనం**

*వేములవాడ, ప్రభాతవార్త :*

మంత్రి కేటీఆర్ రాహుల్ గాంధీకి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీపై మంత్రి కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు రాజన్న ఆలయం ముందు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కేటీఆర్ మితి మీరిన అహంకారంతో మాట్లాడుతున్నారని, వ్యవసాయం అంటే దండుగ అనే చంద్రబాబు నాయుడు పక్కన ఉంది ఆనాడు మీ నాయనే అన్నారు. మీ సీఎండి ప్రభాకర్‌రావు స్వయంగా వేములవాడలో 24 గంటల కరెంటుపై క్లారిటీ ఇవ్వలేదని, మొన్నటి వరకు పంటలు కొనలేక రైతులను ఇబ్బంది పెట్టింది బిఆర్ఎస్ పార్టీ కాదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వకుళాభరణం శ్రీనివాస్, నాయకులు సంగ స్వామి యాదవ్, చిలుక రమేష్ , చంద్రగిరి శ్రీనివాస్‌గౌడ్, కూరగాయల కొమురయ్య, కనికరపు రాకేష్, తూము మధు, చిలువేరి శ్రీనివాస్‌గౌడ్, సూగూరి లక్ష్మి నాగభూషణం, తోట లహరి, ఎర్రం రాజు, సోయినేని కరుణాకర్, లింగంపల్లి కిరణ్, మెండె రాజు, నాగుల మహేష్, ఖమ్మం గణేష్, కోలకాని రాజు, మామిడాల శ్రీకాంత్, తంగేళ్ల గణేష్, మర్రిపెల్లి రాజు పాల్గొన్నారు.



# వేములవాడ వార్త

## కార్మికులు లేకపోతే గ్రామాల్లో పరిశుభ్రత లోపిస్తుంది...

**- బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ రవిగౌడ్**

**- గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి**

**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ



కార్మికులు చేస్తున్న సమ్మెకు బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ కంచర్ల రవిగౌడ్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికులు లేకపోతే గ్రామాల్లో పరిశుభ్రత లోపిస్తుందని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల శ్రమ వల్లే గ్రామాలకు అవార్డులు వస్తున్నాయని అన్నారు. కరోనా సమయంలో కార్మికులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పనిచేశారని తెలిపారు. ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కమిటీ పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్మికుల జీతాలను 19 వేలు పెంచి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం సిరిసిల్ల టౌన్ అధ్యక్షులు అనిల్, రాము తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు పడుతున్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**- అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దు**

**-డీఎస్పీ నాగేంద్రచారి**

*వేములవాడటౌన్, ప్రభాతవార్త :*



వర్షాకాలం నేపథ్యంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి సూచించారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ వర్షాలు పెరిగే అవకాశం ఉందని వాతావరణశాఖ చెబుతుందని, రైతులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రైతు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ వైర్లు ముట్టుకోవద్దన్నారు. వర్షం పడడంతో చిన్న పిల్లలు సరదాగా ఆట ఆడడానికి బయటకు వెళ్తుంటారని తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ ఉండాలని, చెరువుల్లో చేపలు పట్టేవారు జాగ్రత్తగా ఉండాలన్నారు. వాహనదారులు వెళ్లే క్రమంలో స్లిప్ అయ్యే అవకాశాలు ఉంటాయని, హెల్మెట్ తప్పక ధరించాలన్నారు. రోడ్డుపై లోతట్టు ప్రాంతాల్లో నీరు దాటే సమయంలో ఒకసారి కర్రతో లోతు చూసిన తర్వాతే వాహనదారులు వెళ్లాలన్నారు. ఉరుములు మెరుపులు వచ్చే క్రమంలో చెట్ల వద్దకు వెళ్లరాదన్నారు. గ్రామాల్లో పాత ఇల్లు కూలిపోయే దశలో ఇల్లు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఫాజుల్‌నగర్, హన్మాజీపేట నక్కవాగు వద్ద జాగ్రత్త వహించాలన్నారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

## వర్షాన్ని లెక్కచేయకుండా వార్డు సుందరీకరణ చేస్తున్న 22వ వార్డు కౌన్సిలర్

*వేములవాడటౌన్, ప్రభాతవార్త :*



వేములవాడ పట్టణంలోని 22వ వార్డు కౌన్సిలర్ ఇప్పపూల అజయ్ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వార్డులో తిరుగుతూ వార్డు సుందరీకరణ చేపట్టారు. వార్డు ప్రజలకు ఇబ్బంది కాకుండా వర్షాల వల్ల ఇంట్లోకి పాములు ఇతర కీటకాలు పిచ్చిమొక్కలు వల్ల ఇబ్బంది తలెత్తే అవకాశం ఉన్నందున వాటిని దృష్టిలో పెట్టుకొని దగ్గరుండి మున్సిపల్ సిబ్బందితో వార్డు మొత్తం శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలను అజయ్‌ను అభినందించారు.

## ప్రధానమంత్రి జన్‌ధన్ యోజా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*వేములవాడటౌన్, ప్రభాతవార్త :*



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి జన్‌ధన్ యోజనా పథకాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకు రీజినల్ మేనేజర్ సుశాంత్ కుమార్ కోరారు. వేములవాడ పట్టణంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు శాఖ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన పథకం కింద ఖాతాలు తెరిచేందుకు గాను ప్రత్యేక క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇట్టి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు వేములవాడ బ్రాంచి మేనేజర్ శ్రీనివాస్‌రావు, క్యాషియర్ శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ బూత్ కన్వీనర్‌గా రాజశేఖర్

**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీ కన్వీనర్‌గా రాజశేఖర్‌ను ఎంపిక చేశారు. ఈ



సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పడిగల రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌ల మార్గదర్శనంలో జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య ఆదేశాల మేరకు బూత్ కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. బంగారు తెలంగాణ నిర్మాణం కోసం ముఖ్యమంత్రి నిరంతరం కృషిచేస్తున్నారన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పడిగల రాజు, సర్పంచ్ మిట్టపల్లి పద్మ జవహర్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు అవధూత మహేందర్, బొడ్డు శ్రీధర్, మైనార్టీ నాయకులు హమీద్, బిసి సెల్ అధ్యక్షుడు ఆరుకుటి మహేష్, ఉపసర్పంచ్ నాయిని వేణు, గ్రామశాఖ అధ్యక్షులు నల్లగొండ ప్రవీణ్, మహేందర్, సాయి, కృష్ణ, నరేష్, ప్రభాకర్, బాబు, వేణు రాజు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వ్యాఖ్యలు హాస్యాస్పదం

**- పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట లహరి**



**వేములవాడటౌన్, ప్రభాతవార్త :** ప్రతిపక్ష నాయకులను మీకు దమ్ముంటే పోటీచేసి నామీద గెలువు లేదంటా నా పక్కనున్న పదిమంది చాలు నిన్ను ఓడించడానికి అని ఎమ్మెల్యే రమేష్‌బాబు మొన్నటి రోజున మాట్లాడిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట లహరి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేములవాడ మున్సిపల్ పరిధిలో ఏ వార్డులోనైనా వందరూపాయలు ఖర్చు చేయకుండా మనమిద్దరం రాజన్న మీద ప్రమాణం చేసి పోటీలో ఉందాం, ఎవరు గెలుస్తారో చూసుకుందామని సవాల్ విసిరారు. ప్రజలు ఇదంతా గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతారన్నారు.

## లక్ష్మీపూర్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు నల్లగొండ ప్రవీణ్‌గౌడ్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను సర్పంచ్ మిట్టపల్లి పద్మ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లబ్ధిచేకూరడం సంతోషకరమన్నారు. చెక్కులను మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పద్మ జవహర్‌రెడ్డి, ఉపసర్పంచ్ నాయిని వేణు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పడిగల రాజు, అవదూత మహేందర్, ఆర్కుటి మహేష్ యాదవ్, మల్లారం నరేష , ప్రభాకర్, నాగసాని రాజశేఖర్, సాయి కృష్ణ, కృష్ణభగవాన్, అజయ్, శ్రీకాంత్, రాజు, వేణు తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీ కార్మికుల సమ్మె పరిష్కారానికి చొరవ చూపాలి

## - సిటియు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత

మంథని - ప్రభాతవార్త

గ్రామపంచాయితీ కార్మికులు తమ న్యాయమైన సమస్యల సాధనకోసం సమ్మెచేసు_14రోజులు గడిచిన ప్రభుత్వం పట్టించుకోవటం లేదని తమ సమస్యలను పరిష్కరించే విధంగా చొరవ చూపాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు. మంగళవారంత మున్సిపల్ కార్యాలయం వద్ద నుండి గ్రామపంచాయితీ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికులకు ఉద్యోగ భద్రతతో పాటు పలు పిఎఫ్ అమలు చేయాలని అదేవిధంగా పంచాయితీ కార్మికుల డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు ఆకుల చంద్రశేఖర్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బూడిద గణేష్, గ్రామపంచాయితీ



కార్మికుల జిల్లా అధ్యక్షుడు కాసిపేట ఆశోక్, ప్రధానకార్యదర్శి జక్కుల మల్లికార్జున్, నాయకులు అక్కపాక ప్రభాకర్, మిట్ట శ్రీనివాస్, ఎనగందుల వెంకటేష్, తుంగని శంకర్, పొట్ల రవితో పాటు ప్రజాసంఘాల నాయకులు ఆర్ల సందీప్, వేల్పుల సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం ప్రజల విశ్వాసం కోల్పోయిన ఎమ్మెల్యే కోరుకంటి

## - తెలంగాణ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గొర్రె రమేష్

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం ప్రజల విశ్వాసం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కోల్పోయాడని, ఆయన వెంట ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని తెలంగాణ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గొర్రె రమేష్ డిమాండ్ చేశారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తెలంగాణ వ్యతిరేకని, దళిత వ్యతిరేకని, అవినీతిపరుడని ఆరోపించారు. తెలంగాణకు సంబంధించిన కార్పొరేటర్లకు అన్యాయం చేసి ఆంధ్రకు సంబంధించిన బంగి అనిల్ కుమార్‌ను కార్పొరేషన్ మేయర్‌గా చేసి తెలంగాణ ద్రోహి అయ్యారని అన్నారు. ఉద్యమకారునన్ని గొప్పలు చెప్పుకుంటున్న ఎమ్మెల్యే నిజంగా ఉద్యమకారుడైతే ఆయన మీద ఎన్ని కేసులు ఉన్నాయో ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆయన బిఆర్ఎస్‌కు కూడా వ్యతిరేకమని, పార్టీ టికెట్ ఇవ్వనందుకు 2014, 2018లో పార్టీకి వ్యతిరేకంగా పోటీ చేశారని, గెలిచాక సిగ్గు లేకుండా మళ్లీ బిఆర్ఎస్‌లో చేరి, జిల్లా అధ్యక్షుడు కూడా అయ్యాడని అన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నుంచి కార్పొరేటర్ టికెట్ ఇప్పించి పోటీ చేయించి, బిఆర్ఎస్ ఘోర ఓటమికి కూడా కారణమయ్యాడని అన్నారు. తన అనుచరులతో



ఆర్ఎఫ్‌సిఎల్‌లో ఉద్యోగాల పేర 750 మంది నిరుద్యోగుల వద్ద నుంచి 50 కోట్ల రూపాయలు వసూలు చేయించి తిరిగి ఇవ్వకుండా కొంత మంది చావులకు కూడా ఆయన కారణమయ్యాడని అన్నారు. చందర్ 2018లో ఎలక్షన్ కమీషన్‌కు సమర్పించిన అఫిడవిట్ తమ వద్ద ఉందని, లెక్కలు కూడా ఉన్నాయని, ఒకప్పుడు ఆటోవాలా ఇప్పుడు అదాని, అంబానీ ఎలా అయ్యాడో తెలియజేస్తూ తన ఆస్తులను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రకటించిన ఆస్తులనే రాబోయే ఎన్నికల్లో ఎలక్షన్ కమీషన్‌కు సమర్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు జక్కం కవిత, పొన్నం రజిత, జి.అఖిల్ వర్మ, కన్నం భానుచందర్, చెరుకు పైడి, సలిగంటి ఓదెలు, మంద మొగిలి తదితరులున్నారు.

# రామగుండం మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - తహశీల్దార్ జాహెద్ పాషా

గోదావరిఖని, ప్రభాతవార్త.

రానున్న 48 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రామగుండం మండల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, కొన్ని జాగ్రత్తలు పాటించాలని తహశీల్దార్ జాహెద్ పాషా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వర్షానికి తడిసిన విద్యుత్ స్తంభాలను, గోడలను తాకకూడదని, చెట్ల కింద ఉండరాదని, ఫోన్స్ ఉపయోగించరాదని తెలిపారు. రైతులు బావులు, బోర్‌ల వద్ద కరెంట్ పెట్టే ముందు తడిసిన స్టార్టర్ బాక్స్‌లను, ఫ్యూజ్ బాక్స్‌లను చేతులతో ముట్టుకోరాదని తెలిపారు. వర్షానికి రోడ్లు కొట్టుకుపోయి, గుంతలు ఏర్పడి, అందులో నీరు నిల్వ ఉండి ఆ గుంటలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురి అయ్యి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉందని తెలిపారు. వర్షాలకు కల్వర్టు, చిన్న చిన్న బ్రిడ్జీల వద్ద నీరు ప్రవహిస్తున్నప్పుడు వాహనాలతో దాటడానికి సాహసం చేయవద్దని తెలిపారు.



# రైతులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

## చైతన్య వ్యవసాయ కళాశాల అగ్రికల్చర్ డీన్ డాక్టర్ సిహెచ్ చేరాలు

జమ్మికుంట, ప్రభాత వార్త:

మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలని చైతన్య వ్యవసాయ కళాశాల అగ్రికల్చర్ డీన్ డాక్టర్ సిహెచ్ చేరాలు అన్నారు. 95వ వ్యవస్థాపక అండ్ సాంకేతిక దినోత్సవం మంగళవారం మూడవ రోజును పురస్కరించుకుని మహిళా సంఘాల సభ్యులు, మహిళా రైతులు, రైతులు, మత్స్య రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి చైతన్య వ్యవసాయ కళాశాల అగ్రికల్చర్ డీన్ డాక్టర్ సిహెచ్ చేరాలు మాట్లాడుతూ.... భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి నుండి నూతన సాంకేతిక పద్ధతులను పరిజ్ఞానాన్ని తీసుకుని రైతులు పాటించడం ఎంతో అవసరం ఉందని పేర్కొన్నారు. అదే విధంగా పర్యావరణ పరిరక్షణ, నేల ఆరోగ్యం అనేది కూడా ప్రతి ఒక్కరిపై ఆధారపడి ఉంటుందని గుర్తు చేశారు. అధిక గాడత కలిగిన రసాయనిక మందులు వాడకం ను తగ్గించుకోవాలని సేంద్రియ పద్ధతులపై అవగాహన పెంచుకుంటూ నేల ఆరోగ్యాన్ని కాపాడుతూ మనుషుల ఆరోగ్యాన్ని రైతులు కాపాడుకోవాలని కోరారు. అదే



విధంగా ఎఫ్‌సిఎస్ డైరెక్టర్ బొల్ల సుధాకర్ మాట్లాడుతూ... మత్స్య రైతులు చేపల పెంపకం పై విలువ ఆధారిత ఉత్పత్తులపై కూడా శ్రద్ధ వహించడం వలన తగు లాభాలు పొందగలరని సూచించారు. అదే విధంగా సీనియర్ శాస్త్రవేత్త హెడ్ డా. ఎన్ వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ... ఈ సంవత్సరం చిరుధాన్యాల ప్రాముఖ్యతను పేర్కొంటూ కరోనా తర్వాత చాలా మందిలో అనేక ఆరోగ్య సమస్యలు ఏర్పడడం వలన పోషకాహారం కోసం చిరుధాన్యాలను రోజు వారి ఆహారంలో భాగంగా చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు, సర్వోదయ ఎన్‌జీవో సభ్యులు కార్యాలయ సిబ్బంది, వివిధ గ్రామాల నుండి మహిళలు, రైతులు సుమారుగా 78 మంది పాల్గొన్నారు.

# నేటి విద్యుత్ వినియోగ దారుల సదస్సు వాయిదా

మంథని - ప్రభాతవార్త

నేడు బుధవారం మంథని డివిజన్‌లోని ముత్తారం మండల కేంద్రంలో నిర్వహించే విద్యుత్ వినియోగదారుల సదస్సును బారీ వర్షాల కారణంగా వాయిదా వేస్తున్నట్లు టిఎస్ఎన్‌పిడిసిఎల్ సిజిఆర్ఎఫ్ చైర్మన్ వేణుగోపాలచారి తెలిపారు. దీనిని విద్యుత్ వినియోగదారులు గమనించాలని ఆయన కోరారు. తరువాత తేదిని త్వరలో ప్రకటిస్తామని ఆయన తెలిపారు.

# రెయిన్ కోట్‌ల పంపిణీ

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



గోదావరి అర్బన్ బ్యాంక్ పదవ వార్షికోత్సవం సందర్భంగా సుల్తానాబాద్ అర్బన్ బ్యాంక్ మెనేజర్ అంతటి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో పలువురికి రైన్ కోట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మెనేజర్ మాట్లాడుతూ గోదావరి అర్బన్ బ్యాంక్ చిన్న వ్యాపారస్తులకు ఎంతో మేలు జరిగే రుణాలను అందిస్తుందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడం గొప్ప విషయమని పలువురు అన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది తిరుపతి, రమేష్, మౌనిక, వరలక్ష్మి, శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, నల్ల శ్రీనివాస్ తదితరులున్నారు.

# సాధారణ ప్రసవాలను చేసేందుకు కృషి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



సాధారణ ప్రసవాలను చేసేందుకు తాము కృషి చేస్తున్నామని సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ రమాదేవి అన్నారు. హైదరాబాద్‌కు చెందిన యువతి శైలజ గర్భం దాల్చినప్పటి నుంచచి అక్కడే ప్రతి నెల వైద్యుల సూచనల మేరకు పరీక్షలు నిర్వహించుకొని మందులు వాడుతుంది. సాధారణ కాన్పు జరిగిందని అక్కడి ఆసుపత్రి వైద్యులు తెలుపగా, తమకు బంధువైన మహేందర్ డాక్టర్‌ను సంప్రదించగా, ఆయన సూచన మేరకు సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు సూపరింటెండెంట్ రమాదేవిని కలిసి ఆమె సూచనల మేరకు సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి రాగా ఆసుపత్రి వైద్యురాలు రమాదేవి పర్యవేక్షణలో సాధారణ కాన్పు చేయగా, పండంటి ఆడ శిశువుకు జన్మనిచ్చానని యువతి పేర్కొంది. డాక్టర్ రమాదేవికి, ఆసుపత్రి స్టాఫ్‌కు శైలజ కృతజ్ఞతలు తెలిపింది.

# ఆయుర్వేద వైద్య శిబిరం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

మాతా రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద సౌజన్యంతో ఈ నెల 20న యైటింక్లయిన్‌కాలనీలోని సిఇఆర్ క్లబ్‌లో ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం రోజున ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సిఇఆర్ క్లబ్‌లో ఆయుర్వేద నిపుణులు డాక్టర్ విశ్వనాథ మహర్షి వైద్య పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. ఈ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర గ్రామాల ప్రజలు ఆయుర్వేద వైద్య శిబిరంను వినియోగించుకోవాలని కోరారు.

# రైతన్న మేలుకో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలి

## ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి

ఓదెల, ప్రభాత వార్త:

రైతన్నలారా మేలుకోని కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి పిలుపునిచ్చారు. రైతులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకుల తీరుపై ఓదెల మండలంలోని కొలనూర్, ఉప్పరపల్లి, గోపరపల్లి, హరిపురం గ్రామాల రైతులతో కొలనూర్ రైతు వేదికలో మండల పార్టీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మేలుకో రైతన్న సమావేశానికి ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ పాలనలో పంటలు ఎండి... రైతుల కంట కన్నీరు కారింది... తెచ్చిన అప్పులకు మిత్తిలు కట్టలేక అన్నదాతల గుండెలు ఆగిపోయాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో కరెంటు కష్టాలను అంత తొందరగా ఎలా మర్చిపోతామని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కరెంటు కష్టాలకు శాశ్వతంగా చరమగీతం పాడాలని కేసీఆర్ ఉద్యమ జెండాను ఎత్తుకున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సాగు రంగాన్ని సంక్షోభం నుండి బయటపడేయాలని సాగు నీటి రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి ఎన్నో విప్లవాత్మక పథకాలను తీసుకువచ్చారని తెలిపారు. 9 ఏళ్ళలో నాలుగున్నర లక్షల కోట్లను ఖర్చు చేసి సరికొత్త రికార్డు సృష్టించారని వెల్లడించారు. మూడు పంటల తెలంగాణ కావాలని బిఆర్ఎస్ సంకల్పం తీసుకుంటే... మూడు గంటల కరెంటు చాలని కాంగ్రెస్ రైతు ద్రోహి విధానాన్ని ప్రకటించిందని మండిపడ్డారు. మూడు పంటల బిఆర్ఎస్ కావాలా...?? మూడు గంటల కాంగ్రెస్ కావాలా...?? తెలంగాణ రైతాంగం



తేల్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కునారపు రేణుక దేవి, రైతు సమితి మండల కో ఆర్డినేటర్ కావేటి రాజు, మార్కెట్ వైస్ చైర్మన్ మండల పార్టీ అధ్యక్షుడు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, ఆకుల మహేందర్, జిల్లా డైరెక్టర్ బుచ్చిరెడ్డి, అనుబంధ సంఘాల అధ్యక్షులు పోతర్ల శ్రీనివాస్, సర్పంచులు సామ మణిమ్మ శంకర్, కర్క మల్లారెడ్డి, గుండేటి మధు యాదవ్, ఎంపిటిసి గోపు లావణ్య నారాయణ రెడ్డి, ఉప సర్పంచ్ పాకాల సంపత్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ అమ్ముల బిక్షపతి యాదవ్, రైతు సమితి గ్రామ కో ఆర్డినేటర్ లు బండారి ఐలయ్య, గ్రామశాఖ అధ్యక్షులు నరేందర్, రాకేష్, సాయిలు, నాయకులు కాసరపు ఐలయ్య, అంజిరెడ్డి, చిన్న రాజిరెడ్డి, సాతూరి రవి, సాతూరి రాజేశం, మద్దెల శ్రీనివాస్, బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చట్టబద్ధంగా చేసే సమ్మెను విచ్ఛిన్నం చేస్తున్న పంచాయతీ కార్యదర్శులు

## సిఐటియు మండల కన్వీనర్ కదిరే రమేష్

సైదాపూర్, ప్రభాత వార్త:

చట్టబద్ధంగా చేసే సమ్మెను పంచాయతీ కార్యదర్శులు విచ్చిన్నం చేస్తున్నారని, పంచాయతీ కార్యదర్శుల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిఐటియు మండల కన్వీనర్ కదిరే రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం సైదాపూర్ మండలంలో బస్టాండ్ సమీపంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె ఈనెల జూలై 6వ తారీఖు నుండి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్నారు కానీ సైదాపూర్ మండలంలోని పంచాయతీ సెక్రటరీలు సమ్మెలోకి మీరు వెళితే మిమ్మల్ని పనిలో నుంచి తీసేస్తామని గ్రామపంచాయతీ కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. రాజ్యాంగబద్ధంగా ప్రతి కార్మికునికి సమ్మె చేసుకునే హక్కు ఉన్నదని, కానీ పంచాయతీ సెక్రటరీలు సమ్మె చేసుకునే హక్కును కాలరాస్తూ వారు ఇష్టం వచ్చినట్లు కార్మికుల పట్ల భయాందోళనకు గురి చేస్తూన్నారని, వారి యొక్క సమ్మెకు అడ్డుపడుతున్నా



పంచాయతీ సెక్రటరీపై ప్రభుత్వం వెంటనే స్పందించి వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు జంగా చంద్రయ్య, సైదాపూర్ గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్షులు మొలుగూరి ప్రేమ్ కుమార్, లింగయ్య, సరోజన, సంపత్, రాజేష్, బిక్షపతి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నిర్మూలనపై వైద్య శాఖ అవగాహన సదస్సు

## చిగురుమామిడి మెడికల్ ఆఫీసర్ డా: ధర్మనాయక్

చిగురుమామిడి, ప్రభాతవార్త

ఈనెల 20వ తేదీన నిర్వహించబోయే జాతీయ నులి పురుగుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలని చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం రోజున వైద్యశాఖ మెడికల్ ఆఫీసర్ డా: ధర్మనాయక్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందు కోసం ఆరోగ్యకార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు, జూనియర్ కళాశాల అధ్యాపకులకు నులిపురుగుల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ పిల్లలలో నులిపురుగుల వలన రక్తహీనత, అలసట, ఏకాగ్రత లోపించుట, మానసిక అభివృద్ధిలో మందకొడి వంటి లక్షణాలు ఉంటాయన్నారు. పిల్లల ఆరోగ్య దృష్ట్యా, పిల్లల ఎదుగుదల కోసం ప్రతి ఆరు నెలలకు ఒకసారి అంగన్ వాడీ కేంద్రాలలో పాఠశాలల్లో ఆల్బెండజోల్ మాత్రలను ఆరోగ్య నిబంధనల మేరకు పిల్లలకు వేయించాలన్నారు. పిల్లలకు ఆరోగ్య అలవాట్లతో బాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం నేర్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా: సందీప్‌రెడ్డి, డా: ప్రత్యుష, డా: కార్తీక్, సీహెచ్ఓ రఫిక్, హెల్త్ సూపర్‌వైజర్లు హాజీబాబా, చంద్రకళ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ఇందిరా, రాజాశ్రీ, ప్రాథమిక ఆరోగ్యకేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికలలో రైతన్నలే కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలి

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :

రాబోయే ఎన్నికలలో రైతులే కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పెగడపల్లి, మడిపల్లి, అంకంపల్లి, ఆశన్నపల్లె, మడిపల్లికానలీ, గంగారం గ్రామాల రైతులతో పెగడపల్లి రైతువేదికలో రైతు మేలుకొలుపు కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో పంటలు ఎండి రైతుల కంట కన్నీరు తెచ్చిన అప్పులకు మిత్తిలు కట్టలేక అన్నదాతల గుండెలు ఆగిపోయామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలోని కరెంట్ కష్టాలను అంతతొందరగా ఎలా మర్చిపోతామని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రంలో కరెంట్ కష్టాలకు శాశ్వతంగా చరమగీతం పాడాలని కేసీఆర్ ఉద్యమ జెండాను ఎత్తుకున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సాగు రంగాన్ని సంక్షేభం నుండి బయటపడేయాలని సాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి ఎన్నో విప్తవాత్మక పథకాలను తీసుకువచ్చారని తెలిపారు. 9 ఏళ్లలోనే నాలుగున్నర లక్షల కోట్లను ఖర్చు చేసి సరికొత్త రికార్డు సృష్టించారని వెల్లడించారు. మూడు పంటల తెలంగాణ కావాలని బిఆర్ఎస్ సంకల్పం తీసుకుంటే మూడు గంటల కరెంటు చాలని కాంగ్రెస్ రైతు ద్రోహ విధానాన్ని ప్రకటించిందని మండిపడ్డారు. మూడు పంటల బిఆర్ఎస్ కావాలా..? మూడు గంటల కాంగ్రెస్ కావాలా..? తెలంగాణ రైతాంగొం తేల్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వంగళ తిరుపతిరెడ్డి, రైతు సమితి మండల కో ఆర్డినేటర్ నిదానపురం దేవయ్య, మండల పార్టీ అధ్యక్షుడు గొడుగు రాజకొమురయ్య, పిఎసిఎస్ చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, సర్పంచులు కొనకటి మల్లారెడ్డి, రమా వెంకన్న, రాణి మోహన్, చిరంజీవి, స్వప్న నాగరాజు, ఎంపిటిసిలు సుంకం నిర్మల మల్లారెడ్డి, మానస సతీష్, పెండ్లి సంపత్, రైతు సమితి గ్రామ కో ఆర్డినేటర్ లు జంగ రమణారెడ్డి, ముస్కు అనంతరెడ్డి, ఎరుకల మల్లయ్య, గ్రామశాఖ అధ్యక్షులు కూకట్ల నవీన్, ముస్కు శ్రీనివాస్, కూస హరీష్, నర్సింగం, తూడి మల్లేష్, సర్పంచ్ ఆడెపు శ్రీదేవి



రాజు, మాజీ ఎంపిటిసి రాంచంద్రం, మాజీ సర్పంచ్ జక్కే రవి, రవీందర్‌రెడ్డి, ఈర్ల శ్రీనివాస్, మధుసూధర్‌రెడ్డి, రాజేశం, ఏడెల్లి శంకర్, స్వామి, రవి, శ్రీనివాస్‌రెడ్డి, కొమురయ్య, శ్రీనివాస్, భిక్షపతి, శివ, బిఆర్ఎస్ పిఎసిఎస్ డైరెక్టర్లు ముసుకు శ్రీనివాస్, ముసుకు తిరుపతి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

# సిఎం కేసిఆర్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిల దిష్టిబోమ్మ దగ్ధం..



జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, హుజురాబాద్ పట్టణంలోని ప్రధాన కూడళ్లలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిల దిష్టిబోమ్మలను జిల్లా కాంగ్రెస్ నాయకులు శవయాత్ర నిర్వహించి దగ్ధం చేసారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మాట్లాడిన మాటలను వక్రీకరిస్తూ, రాష్ట్రంలో కాంగ్రెస్ రోజు రోజుకు బలపడుతుండడంతో జీర్ణించుకోలేక సిఎ కెసిఆర్, మంత్రి కెటిఆర్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్‌పై ప్రజల్లోకి తప్పుడు సమాచారం అందిస్తూ, ప్రజలను తప్పుదోవపట్టిస్తున్నారు. వ్యవసాయానికి 24గంటల ఉచిత కరెంట్ ఇచ్చిన చరిత్ర కాం గ్రెస్ పార్టీదేనని కాంగ్రెస్ నాయకులు వాపోయారు. జమ్మికుంటలో సిఎం కెసిఆర్ దిష్టిబోమ్మకు శవయాత్ర నిర్వహించి బ్రిడ్జికి తాడు కట్టి దిష్టిబోమ్మను దగ్ధం చేసారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఎదిగి, పదవి వ్యామోహంతో కోవర్టుగా మారి, బిఆర్ఎస్ పార్టీలో చేరి కాంగ్రెస్ నాయకులపై, టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కబర్దార్ అని ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పత్తి కృష్ణారెడ్డి, సాయిని రవి, గూడెపు సారంగపాణి, ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, యండి సలీం, సొల్లు బాబులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఏ ఇంట్లోను నీరు నిలువ ఉండొద్దు

- ఆ దిశగా ప్రజలను చైతన్యం చేయాలి
- మంచినీరులోనే డెంగ్యూ దోమలు వృద్ధి చెందుతాయి
- వారానికి 3 రోజులు డ్రై డే పకడ్బందీగా చేపట్టాలి
- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి
- సిరిసిల్లలో డ్రై డే కార్యక్రమ క్షేత్ర పరిశీలన





**సిరిసిల్ల బ్యూరో, జూలై 18, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రతి ఇంట్లో ఉన్న నీటి నిలువలు లేకుండ ఫ్రైడే..డ్రైడే పాటించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రజలను కోరారు. మంగళవారం డ్రైడేను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ సిరిసిల్ల పట్టణంలోని 17,18,19 వార్డులలో పర్యటించి పారిశుధ్య తనిఖీలు నిర్వహించారు. కలెక్టర్ సైడ్ డ్రైనేజీలు, ఇండ్లలో పరిశీలించి నిలువ నీటిలో లార్వా ఉన్నది..లేనిదీ పరిశీలించారు. ఇంటింటికి తిరిగి ఇంట్లో పరిసరాలను పరిశీలిస్తూ నీటి నిలువలను తొలగిస్తూ జాగ్రత్తల విషయంలో ప్రజలకు కలెక్టర్ అవగాహన కల్పించారు. మిషన్ భగీరథ నీరు వస్తుందా...? చెత్త సేకరణ వాహనం రోజూ మీ ఇంటికి వస్తుందా అంటూ ప్రజలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. నీరు వస్తుందని చెత్త సేకరణ వాహనం రోజు ఇంటికి వస్తుందని తెలిపారు. జ్వరాలు ఎవరికి లేవని సమాదానం ఇచ్చారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇండ్లలో మంచి నీరు నిలువ లేకుండ చూడాలని మంచి నీటిలోనే డెంగ్యూ దోమలు వృద్ధి చెందుతాయని తెలిపారు. వారానికి 3 సార్లు డ్రైడే చేపడితే దోమలు వృద్ధి చెందకుండ దోమకాటు రాకుండ నియంత్రించవచ్చని అన్నారు. పరిశుభ్రమైన ఆహారం, తాగు నీటిని మాత్రమే వర్షకాలంలో తీసుకోవాలని సూచించారు. నిర్లక్ష్యం చేస్తే దోమలు కుట్టి డెంగ్యూ వస్తే చాల కష్టమని ఆర్థికంగా నష్టపోవడంతో పాటు ప్రాణహని ఉంటుందని కలెక్టర్ తెలిపారు. డ్రైడేలో బాగంగా ప్రతి మంగళ, శుక్రవారం, ఆదివారం మెప్మా రిసోర్స్ పర్సన్‌లు, ఎఎన్ఎంలు, ఆశాలు ఇంటింటికి తిరుగుతూ పరిసరాల పరిశ్రుభత ప్రాదాన్యం, కీటక జనిత వ్యాధుల వలన కలిగే నష్టాలను వివరించి చైతన్యం చేయలన్నారు. ఇండ్లలో మంచి నీరు నిలువ ఉంటే వాటిని పారబోయలన్నారు. రోడ్లకు ఇరువైపులా డ్రైన్‌లలో నీరు నిలువ ఉంటే దోమలు వృద్ధి చెందకుండ ద్రావణం పిచికారి చేయలన్నారు. ఉపయోగంలో ఉన్న బావుల్లో నీరు ఉంటే ఆయిల్ బాల్‌లు వేయలన్నారు. ఒకవేళ ఎవరికైనా డెంగ్యూ పాజిటివ్ వచ్చినట్లు గుర్తిస్తే వెంటనే సంబందిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులకు సమాచారం అందించాలన్నారు. వారి ఇంటిలోని అందరికి, చుట్టుపక్కల వారికి పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ప్రత్యేక పారిశుద్య చర్యలు చేపట్టి లార్వాలను గుర్తించి నిర్మూలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. లార్వా ఉన్న చోట యాంటీ లార్వా ఆపరేషన్ చేపట్టాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని నీటి నిలువలు లేకుండ చేసుకుంటూ ఆయిల్ బాల్స్ వేయించాలన్నారు. దోమలు పుట్టకుండ, కుట్టకుండ చూసుకోవాలని తెలిపారు. రెండు వారాలకు ఒక్కసారైన ప్రతి ఇంటిని సందర్శించేలా ప్లాన్ చేసుకోవాలని వర్షకాలం ముగిసే వరకు ఇదే విదంగా చేయాలని కలెక్టర్ వివరించారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని జాగ్రత్తలు పాటిస్తూ కాపాడుకోవాలని కలెక్టర్ సూచించారు.

**బైపాస్ రహదారుల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేయాలి**

పట్టణంలోని బైపాస్ రహదారుల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. మొదటగా రగుడు - వెంకటాపూర్ వైపుగా ఒక కిలో మీటరు వరకు, వెంకటాపూర్ నుంచి రగుడు వైపు ఒక కిలో మీటర్ దూరం వరకు మొక్కలు నాటలన్నారు. వర్షాలు కురుస్తున్న దృష్ట్యా మొక్కలు నాటేందుకు ఇదే సరైన సమయం తెలిపారు. పంచాయితీ రాజ్ కార్యనిర్వహక ఇంజనీర్, మున్సిపల్ అధికారులు సమన్వయంతో డివైడర్, రహదారి ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని త్వరిగతిన పూర్తి చేయలన్నారు. క్షేత్ర పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, జిల్లా వైద్యాదికారి డాక్టర్ సుమన్ మోహన్‌రావు, పంచాయితీ రాజ్ కార్యనిర్వహక ఇంజనీర్ సూర్య ప్రకాష్, టౌన్ ప్లానింగ్ అదికారి అన్సారీ తదితరులు పాల్గొన్నారు.

# జులై 23 వరకు పెండింగ్ ఓటరు దరఖాస్తులను పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జులై 23 వరకు పెండింగ్‌లో ఉన్న ఓటరు దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఓటరు జాబితా రూపకల్పనపై బూత్ స్థాయి అధికారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రెండవ విడత ఓటరు జాబితా సవరణలో భాగంగా డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదల ముందు జులై 23 వరకు మనకు వచ్చిన ప్రతి దరఖాస్తును స్రూట్కటిని పూర్తి చేయాలని, ఓటరు జాబితా నుంచి తొలగించిన ఓటర్ల వివరాలను క్షేత్ర స్థాయిలో మరోసారి ధ్రువీకరణ పూర్తి చేయాలని, ఇంటికి 6 కంటే అధికంగా ఉన్న ఓటర్ల వివరాల ధ్రువీకరణ పూర్తి చేయాలని తెలిపారు. ఓటరు జాబితా నుంచి పెద్ద ఎత్తున ఓటర్ల వివరాలను తొలగించిన నేపథ్యంలో దానికి గల కారణాలను స్పష్టంగా తెలియజేయాలని, ఫొటో సిమిలర్ ఎంట్రీ, డబుల్ ఎంట్రీ తొలగించాలని అన్నారు. జిల్లాలో ఇంటింటి సర్వే నేపథ్యంలో వచ్చిన దరఖాస్తులు, ఆన్‌లైన్ ద్వారా ఫారం 6, ఫారం 7, ఫారం 8 కింద వచ్చిన దరఖాస్తులను జులై 23 నాటికి పరిష్కరించాలని అన్నారు. సమావేశంలో ఆర్డీఓ కె.వీరబ్రహ్మాచారి, ఎన్నికల డిటి ప్రవీణ్, సంబంధిత అధికారులు, బూత్ స్థాయయి అధికారులు తదితరులున్నారు.

# జూనియర్ సివిల్ జడ్జీ కోర్టు ఏర్పాటు చేయాలి

- హైకోర్టు రిజిస్టర్ జనరల్ సృజన కు వినతి పత్రం అందజేత

**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండల కేంద్రంలో జూనియర్ సివిల్ జడ్జీ కోర్టు ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం హైకోర్టు రిజిస్టర్ జనరల్ సృజన కు ఓదెల మండల కేంద్రానికి చెందిన హైకోర్టు న్యాయవాది పొలాస శంకర్, తదితర న్యాయవాదులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఓదెల, సుల్తానాబాద్ మండలాలలో అనేక రకాల కేసులు పెరిగిపోయిన కారణంగా ఇక్కడ అందుబాటులో కోర్టులేమి కారణంగా సుల్తానాబాద్ కోర్టుకు వెళ్ళడం జరుగుతుందని ఎక్కువ మండలాలు సుల్తానాబాద్ కోర్టు పరిధీలో ఉన్న కారణంగా కేసుల పరిష్కారంలో జాప్యం జరుగుతున్న కారణంగా ప్రజలకు, న్యాయవాదులకు ఇబ్బందికరంగా మారిందని, కావున ఓదెల, శ్రీరాంపూర్ మండలాలకు కలిపి ఓదెల మండలంలో నూతనంగా జూనియర్ సివిల్ జడ్జీ కోర్టును ఏర్పాటు చేయడం వలన ప్రజలకు సత్వరమే న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా రిజిస్టర్ జనరల్ మాట్లాడుతూ... అక్కడ ఉన్న పరిస్థితులను ఎంక్వయిరీ చేసి ఓదెల మండలంలో నూతన కోర్టు ఏర్పాటుకు చర్యలు చేపడతామని పేర్కొన్నారు.



ఈటల విలేకరులకు ఎందుకు ఇండ్ల స్థలాలు కేటాయించలేదు...

# ఎమ్మెల్సీ పాడి కౌశిక్ సూటిప్రశ్న



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** హుజురాబాద్ నియోజకవర్గంలో పలు మండలాలలో పనిచేస్తున్న విలేకరులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా జాప్యం చేస్తూ, పబ్బం గడిపిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఈటల రాజేందర్, హుజురాబాద్ నియోజకవర్గ విలేకరుల కష్టాలు, వారికి ఇండ్ల స్థలాలు ఎందుకు కేటాయించలేదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి సూటిగా ప్రశ్నించారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి విలేకరలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం 2014-2023 వరకు ఆనాడు మంత్రిగా, ఇప్పుడు ఎమ్మెల్యేగా పనిచేసిన ఈటల, నియోజకవర్గంలోని సుమారు 250మంది విలేకరులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని పలుమార్లు తన క్యాంపు ఆఫీసు చుట్టూ తిరిగి, తిరిగి అలసిపోయిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని, విలేకరులకు ఇండ్ల స్థలాలు కేటాయిస్తామని బుటాకపు హామీలు ఇస్తూ, కాలయాపన చేసిన వ్యక్తి ఈటల రాజేందర్ అని ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి అన్నారు. ఈరోజు హైద్రాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వం విలేకరుల సమస్యలను పట్టించుకోవడం లేదంటూ ఆరోపణలు చేయడం అతని ఆవివేకానికి నిదర్శనం అన్నారు. ఇంత వరకు హుజురాబాద్, వీణవంక, ఇల్లందకుంట మండలాలకు చెందిన ఏ ఒక్క విలేకరికి ఇండ్ల స్థలాలు కేటాయించలేదని, ఇంకా ఎన్ని రోజులు కాలయాసన చేస్తావని పాడి కౌశిక్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. జమ్మికుంట మండల విలేకరులు గత వారం రోజుల క్రితం ఇండ్ల స్థలాలు కేటాయించాలని గాంధీచౌరస్తా వద్ద రిలే నిరహర దీక్షలు చేస్తున్న, వారికి ఎటువంటి హామీ ఇవ్వకుండా, వారిని పట్టించుకోకుండా నియోజకవర్గంలో తిరిగిన వ్యక్తి ఈటల రాజేందర్ అని ఎద్దెవ చేసారు. ఈ కార్యక్రమంలో ఎస్సి కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ గందె రాధిక, ఎంపిపి ఇనుగాల రాణిలతో పాటు బిఆర్ఎస్ నాయకులు సురేందర్ రెడ్డిలతో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి

దొంగతనాల నివారణకు నిఘా వ్యవస్థను మరింత పటిష్ట పరచాలి

జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : మిస్సింగ్ కేసులతో పాటు చాలా రోజుల నుండి పెండింగ్లో ఉన్న కేసులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ వాటిని త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ సూచించారు.మంగళవారం జిల్లా పోలీస్ స్టేషన్లో ఉన్న పెండింగ్ కేసులపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ ఇప్పటి వరకు నమోదైన కేసులలో నాన్‌గ్రేవ్ కేసులు,గ్రేవ్ కేసుల విషయంలో తీసుకోవాల్సిన చర్యలు గురించి అధికారులకు వివరించారు. గతనెలలో జరిగిన గ్రేవ్,నాన్‌గ్రేవ్, మహిళ సంబంధిత నేరాలు తదితర విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. మిస్సింగ్ కేసుల గురించి మాట్లాడుతూ ఎవరైనా తప్పిపోయారు అని లేదా కనిపించుటలేదు అని ఫిర్యాదు వచ్చినప్పుడు ఆ వ్యక్తి యొక్క ఫోటోని అన్ని పోలీస్‌స్టేషన్లకు పంపించి మిస్సింగ్ వ్యక్తులను కనిపెట్టడానికి ప్రయత్నం చేయాలని అన్నారు.జిల్లాలో మిస్సింగ్ అయిన మహిళలు,చిన్న పిల్లలు కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని ట్రేస్ చేయాలని సూచించారు. గుర్తు తెలియని మృతదేహాలు దొరికినప్పుడు కేసు నమోదు చేయగానే వెంటనే ఫోటోలు సిసిటిఎస్ఎస్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు.దీని ద్వారా ఎక్కడైనా మిస్సింగ్ కేసులను చేదించవచ్చని సూచించారు. దోపిడి, దొంగతనాలు ఇతర రకాల నేరాలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవడంతో పాటు పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు.దొంగతనాల నివారణకు ప్రతి సర్కిల్ పరిధిలో ఒక స్పెషల్ టీంను నియమించి వాటి నివారణకు కృషి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.నేర నియంత్రణ చర్యలలో కీలక పాత్ర పోషించే సిసి కెమరాల ఏర్పాటులో ప్రజలకు సిసి కెమెరాల ఉపయోగాలపై అవగాహన కలిగిస్తూ ప్రజలను,వ్యాపారులను భాగస్వాములను చేయాలని,జిల్లాలో ఎక్కడెక్కడ సిసి కెమెరాలు ఎన్ని ఉన్నాయి.ఎన్ని కెమెరాలు పనిచేస్తున్నాయి.ఇంకా ఎన్ని ప్రదేశాల్లో అవసరం ఉన్నాయో పూర్తి వివరాలు సేకరించాలని అన్నారు. డిఎస్పీలు వెంకటస్వామి, శ్రీనివాస్, సిఐలు రమణమూర్తి,ఆరిఫ్ అలీ ఖాన్,ఎస్ఐలు డిసిఆర్‌బి,ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

